జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 16 సంచిక 01 విశాఖపట్నం గురువారం 24 ఆగస్టు 2023 8 పేజీలు వెల : 5.00

# జయహో భారత్..

## చంద్రుడి దక్షిణధృవంపై తిరంగా రెపరెపలు

## విజయవంతమైన చంద్రయాన్-3.. చంద్రుడిపై ల్యాండింగ్



నెల్లూరు: చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైంది. జాబిల్లిపై భారత్ జెండా పాతింది. అంతరిక్ష చరిత్రలో ఇస్రో సరికొత్త రికార్డు సృష్టించింది. చంద్రయాన్-3 జాబిల్లిపై అడుగుపెట్టింది. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 సురక్షితంగా ల్యాండ్ అయింది. 40 రోజులు ప్రయాణించి చంద్రయాన్-3 జాబిల్లిపై దిగింది. ఇప్పుడు 'వాట్ నెక్ట్స్' అనే ప్రశ్న చాలామందిలో ఉత్సుకత రేకెత్తిస్తోంది. ఇంకొన్ని గంటల్లో ల్యాండర్‌లోని రోవర్ బయటకు వచ్చి పరిశోధనలు చేస్తుందని ఇస్రో చీఫ్ ఎస్.సోమనాథ్ తెలిపారు. వెంటనే ల్యాండర్ నుంచి రోవర్ ఎందుకు బయటకు రాదంటే.. 10 మీటర్ల ఎత్తు నుంచి ల్యాండర్ కిందికి జారిపడినప్పుడు ఆ తాకిడికి పైకి లేచిన చంద్రధూళి సర్దుకోవడానికి కొన్ని గంటలు పడుతుంది. అంతా సద్దుమణిగాక.. ల్యాండర్‌లోని రోవర్ బయటకు వస్తుంది. అప్పుడు ఆ రెండూ పరస్పరం ఫొటోలు తీసుకుని భూమికి పంపుతాయి. రెండూ సురక్షితంగా ఉన్నాయనడానికి ఆ ఫొటోలే నిదర్శనం. దీంతో చంద్రయాన్-3 పూర్తిగా సఫలమైనట్టు లెక్క. చంద్రయాన్-3 కోసం ఇస్రో రూ.615 కోట్లు ఖర్చు చేసింది. 3.84 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి జాబిల్లిపై చంద్రయాన్-3 దిగింది. చంద్రుడి ఉపరితలాన్ని చంద్రయాన్-3 క్షుణ్ణంగా పరిశీలించనుంది. చంద్రుడి నిర్మాణం, పరిమాణం, వాతావరణంపై అధ్యయనం చేయనుంది. **(మిగతా 5లో..)**




## నా జీవితం ధన్యమైంది..

### ఇస్రో సైంటిస్టులకు అభినందనలు: మోదీ

ఇస్రో సైంటిస్టులకు, భారత ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఇది 140 కోట్ల భారతీయుల విజయమని ప్రధాని కోనియాడారు. నేను బ్రిక్స్‌లో ఉన్నా.. నా మనసంతా చంద్రయాన్ మీదే ఉంది.. చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా 1000 మంది ఇస్రో సిబ్బందికి నా అభినందనలు.. ఈ క్షణం కోసం ఎన్నో ఏళ్లు ఎదురు చూశాం.. ఇది ఎంతో అద్భుతమైన క్షణం.. చంద్రయాన్ 3తో భారత్ కొత్త చరిత్ర సృష్టించింది.. కళ్లముందు అద్భుతాన్ని చూశాము.. నా జీవితం ధన్యమైసంది. అమృత కాలంలో తొలి ఘనవిజయం ఇది.. ఈ విజయం దేశం గర్వించే మహోన్నత ఘట్టం.. అంటూ ప్రధాని మోదీ బ్రిక్స్ నుంచి మాట్లాడారు.

## సోలార్ ఎనర్జీ ఒప్పందంతో నిరంతరాయంగా రైతులకు..

# ఉచిత కరెంట్..

### ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి



తాడేపల్లి, కర్నూలు, ఆగస్టు 23, : సోలార్ ఎనర్జీ ఒప్పందంతో నిరంతరాయంగా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. దేశంలోనే అతిపెద్ద మూడు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా ఆయన శంకుస్థాపన చేయడం గమనార్హం. ఈ ప్రాజెక్టుతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. 8వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. పర్యావరణ హితంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టు వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. సోలార్ ఎనర్జీ కోసం రూ.2.49 పైసలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుల కోసం ఎన్ హెచ్ పి సి తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేసే విషయంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తామని చెప్పారు.

**భవిష్యత్తు తరాలకు గ్రీన్ ఎనర్జీ**

పంప్ స్టోరేజ్ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తు తరాలకు గ్రీన్ ఎనర్జీ అందుతుందన్నారు. కాలుష్య కారక విద్యుత్‌పై ఆధారపడే పరిస్థితి క్రమేణా తగ్గుతుందన్నారు. భవిష్యత్తులో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించనున్నట్లు చెప్పారు. వీటికి అనుబంధంగా సోలార్, విండ్ ప్రాజెక్టులు అనుసంధానం అవుతున్న తీరు గ్రీన్ ఎనర్జీలో విప్లవానికి నాందిగా పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం వరకూ సోలార్ వస్తుందన్నారు. సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు విండ్ ఎనర్జీని వాడుకోవచ్చన్నారు. పీక్ అవర్స్‌లో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. **(మిగతా 5లో..)**

# వరి విస్తీర్ణంలో భారీ లోటు..

## 1.53 లక్షల హెక్టార్లలో తగ్గుముఖం



అమరావతి, : సాగునీరు లేక రాష్ట్రంలో ఖరీఫ్ విస్తీర్ణం భారీగా తగ్గుముఖం పట్టే సూచలను కనబడుతున్నాయి. ఖరీఫ్ లో అత్యధికంగా సాగు చేసే వరి సాగు విస్తీర్ణవం 1.53 లక్షల హెక్టార్లు తగ్గిపోయినట్టు కేంద్ర వ్యవసాయశాఖ తాజా గణాంకాలను విడుదల చేసింది. ఈనెల 18 నాటికి దేశవ్యాప్తంగా వివిధ పంటల సాగు విస్తీర్ణంపై క్షేత్రస్థాయిల నుంచి వచ్చిన గణాంకాలను మదింపు చేసి నివేదిక విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పంటల సాగు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో భారీగా తగ్గుముఖం పట్టే అవకాశం కనబడుతున్నట్టు కేంద్ర వ్యవసాయశాక అభిప్రాయ పడింది.ఏపీలో ఏకంగా 1.53 లక్షల హెక్టార్ల వరి విస్తీర్ణం తగ్గుముఖం పట్టటం ఆందోళనకు గురి చేస్తోంది. సాగునీటి వసతుల, ప్రకృతి అనుకూలతలతో ఏటా పెరుగుతూ వస్తున్న వరి సాగు ఒక్కసారిగా తగ్గిపోవటం ద్వారా అయిదేళ్ల కనిష్ట స్థాయికి చేరినట్టు అధికారులు భావిస్తున్నారు. వరితో పాటు నూనెగింజలు 2.66 లక్షల హెక్టార్లు, చెరకు 0.10, పత్తి 2.10, పప్పు దినుసులు 0.45, చిరు ధాన్యాలు 0.17, కంది 0.52, మినుములు 0.08, పెసలు 0.07 లక్షల హెక్టార్లలో తగ్గుముఖం పట్టినట్టు కేంద్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది.ఏపీతో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వరి సాగు విస్తీర్ణం తగ్గినట్టు కేంద్ర వ్యవసాయశాఖ వెల్లడించింది.

## బ్రిడ్జి కూలిన ఘటనలో..

# 22కు పెరిగిన మృతుల సంఖ్య

మిజోరం : రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జి కూలిన ఘటనలో మృతుల సంఖ్య 22కు పెరిగింది. ఐజ్వాల్ కు 21 కిలోమీటర్ల దూరంలోని సాయిరంగ్ ప్రాంతంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. రైల్వే, పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పటి వరకు 22 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. కూలిపోయిన ఉక్కు నిర్మాణం కింద ఉన్న మరో నాలుగు మృతదేహాలను వెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.భైరవి-సాయిరాంగ్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్‌లో భాగంగా కురుంగ్ నదిపై ఆ బ్రిడ్జ్‌ను నిర్మిస్తున్నారు. ఈ ఘటనపై విచారణకు రైల్వే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ పనుల్లో దాదాపు 40 మంది కార్మికులు ఉండి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఈ ఘటనపై



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523

మాస్టర్ కీ TV ఛానల్



Sneha TV

NEWS IS RIGHT

# ఓట్ల దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

## తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, ఆగష్టు 22, ప్రజాపాలన : ప్రజాగ్రహానికి భయ పడే అధికారపార్టీ, వాలంటీర్లు, వైసీపీనేతల ద్వారా,పక్కా ప్రణాళికతో దొంగ ఓట్లనమోదు, అర్హుల ఓట్ల తొలగింపుకు, కుట్రలు చేస్తోందని, ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు. అర్హుల ఓట్ల తొలగింపు, దొంగఓట్ల నమోదు కోసమే, వైసీపీ ప్రభుత్వం తాడేపల్లిలోని ఓ హొటల్లో, హైదరాబాద్‌లో 800 మందితో ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేసిందని ఆరోపించారు. రిప్రంజటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్-1956 లోని కొత్త నిబంధనను కాదని, 1950 యాక్ట్ లోని పాత నిబంధనలప్రకారం, జగన్ ప్రభుత్వం అర్హుల ఓట్లు తీసేస్తోందని విమర్శించారు.ఓటర్ల కు తెలియకుండా, వైసీపీ నియమించిన కిరాయి వ్యక్తులే, ఇష్టాను సారం ఫామ్-7 దరఖాస్తులు ఆన్ లైన్లో అప్ లోడ్ చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి, పర్చూరు నియోజకవర్గంలో 40వేల ఓట్లు తొలగిం చి, గెలవాలన్నదే అధికార పార్టీ పన్నాగ మన్నారు. నాలుగేళ్ల పాలన లో ప్రజల్ని వెానగించి, వారి అన్నులు.. ప్రభుత్వ ఆస్తుల్ని దోచుకున్న వైసీపీ ప్రభుత్వానికి, రోజులు దగ్గరపడ్డాయని గుర్తించిన పాలకులు, మరలా ఎన్ని కుట్రలు, కుతంత్రాలైనా పన్ని, అధికారంలోకి రావాలన్న దుర్బుద్ధితో, దొంగఓట్ల తంతుకి తెరలేపారని, ఎమ్మెల్యే ఏలూరి విమర్శించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ, "అధికారాన్ని అడ్డం పెట్టుకొని, ప్రశ్నించే నోళ్లకు తాళాలేస్తూ, ప్రజల్ని భయపెడుతూ, ఇన్నాళ్లు రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వం, అర్హుల ఓట్లు తొలగించి, దొంగఓట్లతో మరలా అధికారంలోకి రావాలని చూస్తోంది. ఆ క్రమంలోనే పాలకులు శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు, ఎన్నో అక్రమాలకు తెర లేపారన్నారు. ప్రజాస్వామ్యం ప్రజలకు ఇచ్చిన, ఓటు అనే ఆయుధాన్ని వారికి లేకుండా చేసి, ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్న, వారి ఆగ్రహాన్ని తొక్కిపెట్టేలా తెరవెనుక కుట్రలకు సిద్ధమయ్యారని ఆరోపించారు. దానిలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్లు నమోదుచేయిం చడంతో పాటు, టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు. కుప్పం, ఉరవకొండ, విశాఖపట్నం, పర్చూరు నియోజకవ ర్గాల్లో, ఇప్పటికే ప్రభుత్వం అనేక అక్రమాలకు తెరలేపిందన్నారు. పాలకుల అక్రమాలకు సహకరి స్తున్న అధికారులంతా, తాము నాగుపాము పడగనీడలో ఉన్నారని గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ప్రజాస్వా మ్య పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన అధికారులు, స్వార్థ ప్రయో జనాలకోసం, అడ్డదారులు తొక్కి, విలువైన జీవితాలను పాడుచేసుకోవద్దని హితవు పలుకుతున్నామన్నారు. పాలకుల వికృతక్రీడలో పావులు గా మారి, ఉరవకొండ నియోజకవర్గంలో, ఇష్టానుసారం అర్హుల ఓట్లు తొలగించిన అనేకమంది అధికారులు, ఇప్పటికే తీవ్రంగా నష్టపోయా రనే వాస్తవాన్ని, అధికార యంత్రాంగం గ్రహిస్తే మంచిదన్నారు. అర్హుల ఓట్ల తొలగింపు, దొంగ ఓట్ల నమోదు కోసమే..!? వైసీపీప్రభుత్వం తాడేపల్లిలోని ఓ హొటల్లో, హైదరాబాద్ లో 800మందితో రెండు ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేసిందన్నారు.ప్రధాన ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం, ప్రజాస్వామ్య బద్ధంగా అరాచక ప్రభుత్వంపై పోరాడుతోందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా, వాలంటీర్లతో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి, తనకు, తనప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని భావించిన, ప్రజల ఓట్లు తొలగించేందుకు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ నే నిర్వహిస్తున్నారన్నారు. తాడేపల్లిలోని శ్రీ ఫార్చ్యూన్ గ్రాండ్ హొటల్లో, 400 మంది సిబ్బందితో కూడిన ఒక బృందం, ఒక పారిశ్రామిక వేత్త ఆధ్వర్యంలో, హైదరాబాద్ నుంచి పనిచేస్తు న్న మరోబృందం, వాలంటీర్ల సాయంతో, టీడీపీకి పడతా యనుకున్న ఓట్లను తొలగించే ఘట్టాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తోందన్నారు. ప్రజలకు సంబంధించిన సమాచారాన్ని వాలంటీర్ల ద్వారా సేకరించి, దాని ఆధారంగా ఒక్కో నియోజకవర్గంలో టీడీపీకార్యకర్తలు, సానుభూతిపరులకు చెందిన, 10వేల ఓట్లను తొలగించేందుకు, ప్రభుత్వం సిద్ధమైందన్నా రు. దానిలో భాగంగానే 2, 3 నెలల క్రితం,పర్చూరులో స్థానిక వైసీపీ ఇన్‌ఛార్జ్, గ్రామ మండల స్థాయి అధికారులు, బీఎల్వో లతో సమావేశమై, వారి సహకారంతో ఓట్లు తొలగింపుకు శ్రీకారం చుట్టాడన్నారు.ఈ ప్రక్రియ లో గ్రామ, మండలస్థాయి వైసీపీ నేతల సాయంతో, వేల సంఖ్యలో ఫామ్-7 దరఖాస్తుల్ని, ఆన్ లైన్లో అప్ లోడ్ చేయిస్తున్నారన్నారు. ఒకే వ్యక్తి పేరుతో 300, 400 దరఖాస్తులు అప్ లోడ్ చేయిస్తున్నారని,దీని పై నియోజవర్గ, రాష్ట్ర, కేంద్రస్థాయి ఎన్నికల సిబ్బందికి ఫిర్యాదు చేశామని, ఎవరైనా ఒక వ్యక్తి 5 కు మించి ఫామ్-7 దరఖాస్తులు అప్ లోడ్ చేస్తే, వాటిని విచారించే అధికారం స్థానిక బీఎల్వోలకు లేదన్నారు. వాటిని పరిశీలించి విచారించే అధికారం, వీఆర్వోలకు మాత్రమే ఉందన్నా రు. ఒక రాజకీయ పార్టీ బీఎల్ఏ తన వైపు నుంచి, రోజుకి 10దరఖాస్తులకు మించి పెట్టడానికి కూడా వీల్లేదని స్పష్టం చేశారు. కానీ ఇప్పు డు జరుగుతున్న తంతు మొత్తం అందుకు పూర్తి విరుద్ధంగా ఉందని, ఒకే వ్యక్తి వందల సంఖ్యలో, ఫామ్-7 దరఖాస్తులు ఆన్ లైన్లో అప్ లోడ్ చేయడం, వాటిని బీఎల్వోలే ఎలాంటి విచారణ జరపకుండా, ఓకే చేయడం జరుగుతోందన్నారు. ఓటర్ల జాబితా పరిశీలనతో పాటు, ఇంటిం టికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించి, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వినియోగంపై, అవగాహన కల్పించాలంటున్న కేంద్ర ఎన్నికల సంఘం ఆలోచనలు,ఆశయాలను, ఏపీలోని అధికార యంత్రాంగం, తుంగలో తొక్కుతోందన్నారు. తమకు పడవనుకున్న ఓట్లు తొలగించడానికి ముందు, ఈ ప్రభుత్వం వాటిని దొంగఓట్లుగా చూపుతోం దన్నారు. అసలైన, అర్హులైన వారిని, ఓటు వేయకుండా చే యాలన్నదే ఈ ప్రభుత్వ కుట్ర. పర్చూరు నియోజకవర్గంలో 40వేల దొంగ ఓట్లు ఉన్నాయనడం అవాస్తవం.ఆ నెపంతో టీడీపీ కార్యకర్తలు,సానుభూతి పరుల ఓట్లు తొల గించాలన్నదే ప్రభుత్వ ఎత్తుగడ

ప్రభుత్వంలో ఉండి పర్చూరు నియోజకవర్గంలో,40వేలు దొంగఓట్లు ఉన్నాయని, 2014ఎన్నికలసమయంలో టీడీపీ వాటిని నమోదు చేయిం చిందని, వైసీపీనేత ఆమంచి కృష్ణ మోహన్ చెప్పడం హాస్యాస్ప దంగా ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగేటప్పుడు, సాధారణంగా కొత్తగా నమోదయ్యే ఓటర్ల సంఖ్య అధికంగా ఉంటుందని, ఆ విధంగా నమోదయ్యే ఈ.పీ నిష్పత్తి అనేది, సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతుంద న్నారు. 2013 తర్వాత పర్చూరు నియోజక వర్గ ప్రజలు,నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. రెండుసార్వత్రిక ఎన్నికలతో పాటు, పర్చూరు నియోజక వర్గంలో,చిన్నాచితకా ఎన్నికలు 10వరకు జరిగాయని, 10 ఎన్నికలు జరిగితే, ఏనాడూ దొంగ ఓట్ల పై మాట్లాడని వైసీపీ, ఇప్పుడే ఎందుకు వాటిని ప్రస్తావించిందని ప్రశ్నించారు. ఇన్నాళ్లు ప్రజల్ని నమ్ముకొని, అన్ని ఎన్నికల్లో పోటీచేసిన అధికారపార్టీకి ఇప్పుడే అర్హులైన వారి ఓట్లు, దొంగఓట్లుగా ఎందుకు కనిపించాయన్నారు. కేవలం పర్చూరు నియోజకవర్గంలో 40వేల ఓట్లు తొలగించి, టీడీపీ గెలుపు ను అడ్డుకోవాలన్న, అధికారపార్టీ కుట్రపూరిత ఆలోచనలకు నిదర్శనమే, ఆమంచి కృష్ణమోహన్ నిరాధార ఆరోపణలన్నారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలంతా టీడీపీ పక్షాన ఉన్నారన్నారు. తమను, తమ పార్టీని నమ్మడం లేదన్న అక్కసుతోనే, స్థానిక వైసీపీ నేతలు ప్రభుత్వంతో కలిసి, దొంగఓట్ల ముసుగులో నిజమైన ఓట్లు తొలగించేందు కు, సిద్ధమయ్యారన్నారు. పర్చూరు నియోజకవర్గంలో సాగునీటిసమస్యతో, ఉపాధి లేక అనేకప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. అలా వలస వెళ్లిన వారి ఓట్లు, తొలగించాలన్నదే ప్రభుత్వ కుట్ర. దాని కోసం స్థానిక వైసీపీ నేతలు, వాలంటీర్లు ఇప్పటికే ఊళ్లల్లో లేనివారితోపాటు, వైసీపీని వ్యతిరేకిస్తున్న వారి వివరాలు సేకరించారన్నారు. భారత ఎన్నికల సంఘం ని బంధనావళికి విరుద్ధంగా వైసీపీ అర్హుల ఓట్లు తొలగిస్తోంది. అధికారపార్టీ కుట్రలపై అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలి భారత ఎన్నికల సంఘం నిబంధనావళి ప్రకారం ఓట్లు ఇష్టాను సారం తొలగించడానికి వీల్లేదన్నారు.

## హేమంత్ కుమార్ సామాజిక సేవాదృక్పథం స్ఫూర్తిదాయకం



చీరాల, ఆగష్టు 23, ప్రజాపాలన : ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ సామాజిక సేవా దృక్పథం స్ఫూర్తి దాయకమని, పలువురు రోటరీ ప్రముఖులు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, ప్రసాద్ నగర్ లోని దొబెరా బాలికల వసతి గృహం నందు, చీరాల ఇంజనీరింగ్ కాలేజీలో బి.టెక్. ఫైనలియర్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని కాటం.జ్యోతి కి, ఫీజు నిమిత్తం రోటరీ సభ్యులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ రూ.20 వేలు ఆర్థిక చేయూతను అందజేశారు. రోటరీ ఆధ్వర్యంలోనూ, వ్యక్తిగతంగానూ, ప్రతి ఏడాది పేద విద్యార్థులకు చేయూతను అందజేస్తున్న హేమంత్ కుమార్ సామాజిక సేవా దృక్పథాన్ని రోటరీ సభ్యులు, వసతిగృహ వార్డెన్, సిబ్బంది ప్రశంసించారు. బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు వారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు,సెక్రటరీ చీరాల కృష్ణమూర్తి, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, ప్రముఖ సీనియర్ న్యాయవాది బి.హేమంత్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్, జి.వై. ప్రసాద్, తిరుమలశెట్టి లక్ష్మి ప్రతాప్, డా.బాబూరావు, వార్డెన్ మల్లేశ్వరి, రోటరీ సభ్యులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్గదర్శిలో సీఐడీ దాడులు చేయొద్దు.. ఏపీ సర్కార్‌కు హైకోర్టు ఆదేశాలు




అమరావతి: మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై దాడులు చేయడంపై హైకోర్టులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో సీఐడీ దాడులు చేయడానికి వీలు లేదంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. చిట్‌ఫండ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చిట్ రిజిస్ట్రార్ మాత్రమే తనిఖీలు నిర్వహించవచ్చని హైకోర్టు పేర్కొంది. చిట్ రిజిస్ట్రార్ కూడా కార్యాలయ పనివేలల్లో మాత్రమే తనిఖీలు చేయాలని ఆదేశించింది. ఇతర శాఖల అధికారులు ఎవ్వరూ కూడా తనిఖీలు చేసేందుకు వీలులేదని స్పష్టం చేసింది. చందాదారులకు ఫోన్ చేసి వేధింపులు, బెదిరింపులకు పాల్పడకూడదని హైకోర్టు తెలిపింది. మార్గదర్శి చిట్ ఫండ్స్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు తాజాగా తనిఖీలు చేయడాన్ని మార్గదర్శి యాజమాన్యం హైకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు కాసేపటి క్రితమే విడుదల చేసింది.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

### 3 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : తన సొంత డబ్బుతో సహాయం చేసి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గాజులమండ్యం పంచాయతీ దేశమ్మ నగర్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గారినీ ఒక నిరుపేద కుటుంబం సహాయం కోరింది.గత సంవత్సరం తమ కుమారుడు శీను డయేరియాతో వాంతులు చేసుకుంటూ మరణించాడని, అప్పటినుండి తమ కుటుంబ పోషణ దారుణంగా ఉందని మీరే మాకు సహాయం చేయాలని ఎమ్మెల్యే గారిని కోరారు.ఎమ్మెల్యే గారు తక్షణమే స్పందించి వాళ్ల పిల్లల చదువులకు మరియు కుటుంబం గడవడానికి వెంటనే తన సొంత డబ్బు రూ. 3లక్షల నగదు అందించారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబీకులు దేవుడిలా వచ్చి ఆదుకున్న ఎమ్మెల్యే గారు శాశ్వతంగా తమ శాసనసభ్యులుగా ఉండాలని దీవించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు సంధ్య, సర్పంచ్ గంగారి రమేష్,ఎంపీటీసీ సభ్యులు జువ్వల ధనంజయరెడ్డి,వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజ్ కాలువలో పేరుకుపోయిన చెత్త , చెదారం తొలగింపు

### గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తెలిపిన సమస్యకు సత్వర పరిష్కారం



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : తొట్టంబేడు మండలం, తొట్టంబేడు పంచాయితీ పరిధిలోని చెన్నై రోడ్డు మార్గం ప్రక్కనే ఉన్న డ్రైనేజీ కాలువలో గత కొన్ని ఏళ్లుగా చెత్తా,చెదారాలు చేరి మురుగునీరు పోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఇక్కడ జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొనడంతో ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ అధికారులకు, సర్పంచ్ సుబ్బయ్యకు సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నిధులుతో రెండు రోజుల నుండి మండల ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నుండి భారత్ గ్యాస్ గోదాం వరకు ఉన్న డ్రైనేజీ కాలువలో నిలిచిపోయిన వ్యర్థాలను, పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో శుభ్రం చేసే పనులు ప్రారంభించారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంకయ్య, బిల్ కలెక్టర్ రమేష్ బాబు, సచివాలయం పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన బండ్రెడ్డి రామకృష్ణ




గుడివాడ ప్రజాపాలన,ప్రతినిధి. పట్టణంలో నిన్న గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చిరంజీవి గారు పై చేసిన అనుచిత వ్యాఖ్యలు పై జనసేన కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ గారు గుడివాడ వచ్చి మీడియా ముందు మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగ గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బురగడ్డ శ్రీకాంత్ గారితో పాటు కొడమల గంగాదర్, మజ్జి శ్రీనివాస్, వై శ్రీనివాసరావు, బుడమ రాజు, వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, శాంతి నాయుడు, గడ్డం కృష్ణ, సాయన నాని, వెంకట్, మాకిన శివ, దండెం వెంకట్రమణ , భాను, జేమ్స్, చింతా దుర్గా రామకృష్ణ గ్గన స్వాగతం పలకడం జరిగింది ....

## ఘనంగా టంగుటూరి జయంతి వేడుక



నరసాపురం, ఆగస్టు 23 (ప్రజాపాలన ప్రతినిధి) :భారత రాజకీయవేత్త, స్వాతంత్ర సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని టంగుటూరి పోరాట పటిమ ఎంతో గొప్పదని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం ఆయన టంగుటూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ప్రకాశం పంతులు అతి సామాన్య కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. లాభసాటైన న్యాయవాద వృత్తిని వదిలి ఇంగ్లీషు, తెలుగు, తమిళ భాషలలో ఏకకాలంలో నడిచిన స్వరాజ్య పత్రికకు సంపాదకత్వం చేపట్టారని అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జాతికి చేసిన సేవలకు గుర్తుగా 1972 డిసెంబర్ 5 న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారని ఆయన ఆత్మకథ నా జీవిత యాత్ర నాలుగు భాగాల పుస్తకం చాలా స్ఫూర్తినిస్తుందని గాలితోనైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం పంతులని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డికి స్వాగతం పలికిన రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 23 (ప్రజా పాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం లో ముఖ్యఅతిథిగా బాపట్ల ప్రకాశం పల్నాడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైయస్సార్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని ఎ1 కన్వెన్షన్ లో రెండు రోజులు పాటు నిర్వహించే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు నరసరావుపేటకు విచ్చేసిన పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, వై.యస్.ఆర్.సీ.పీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి కి చిలకలూరిపేట రోడ్డులోని ఘన స్వాగతం పలుకుతున్న లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు లినరసరావుపేట నియోజకవర్గం పరిశీలకులు, మైనారిటీల సంక్షేమ సలహాదారులు షేక్ మెహ్మద్ జియాఉద్దీన్ పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో చైతన్య వర్షినికి వినతిపత్రం



గోకవరం ఆగస్టు 23. ప్రజా పాలన: గోకవరం గ్రామస్తులకు ఇళ్ళపట్టాలు ఇవ్వాలని స్థానిక ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు విజ్ఞప్తి చేశారు. గోకవరం గ్రామానికి చెందిన కోళ్ల ఫారం ఎంక్వయిరీ కి బుధవారం వచ్చిన రాజమహేంద్రవరం ఆర్డీవో చైతన్య వర్షినికి గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు గోకవరం గ్రామానికి ఇవ్వవలసిన 800 మంది కి ఇళ్ల స్థలాల కోసం గతంలో ఇచ్చిన 600 మందికి ఎక్కడైతే ఇళ్ల స్థలాలు ఇచ్చారో అక్కడే 800 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి అన్నారు. ఇప్పటికే ఇళ్ల స్థలాలు ఇవ్వడం చాలా ఆలస్యం అయిపోయిందని త్వరలోనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆర్డిఓకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వినతిపత్రం సమర్పించారు.

## జిల్లా విద్యా శిక్షణ సంస్థలో విద్యార్థుల వీడ్కోలు సంబరాలు 2021- 23 విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం



కార్వేటినగరం ఆగస్టు 23 (ప్రజాపాలన): కార్వేటినగరం లోనే జిల్లా విద్యా శిక్షణ సంస్థలో బుధవారం జిల్లా విద్యాధికారి శేఖర్ ఆధ్వర్యంలో అధ్యాపకుల సమక్షంలో 2021 23 విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని మొదటి సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతంగా శిక్షణను పూర్తి చేశారని , వారు భవిష్యత్తులో ఉపాధ్యాయులై విద్యార్థులను సక్రమ మార్గంలో తీర్చిదిద్దాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ తమకు అధ్యాపకులు ఉత్తమంగా శిక్షణ ఇచ్చారని తాము ఈ జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఎప్పటికీ మరువలేమని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా తాము సంబరాలు చేసుకుంటూ వెళుతున్న బాధను మరిచే విధంగా నృత్య ప్రదర్శనలు చేసి అందర్నీ అలరించారు . ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉత్తమ పంచాయతీ పురస్కారం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 23 (ప్రజాపాలన న్యూస్): బుధవారం పాకాల మండలం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ పి.లోకనాథం అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు అధికారులు హాజరయ్యారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ద్వారా ప్రభుత్వ శాఖల్లో జవాబు దారీతనం పెరుగుతుందన్నారు. ఈ సమావేశం నిర్మాణాత్మకమైనదిగా అభివర్ణించారు. అనంతరం పాకాల మండలం, మండల స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారం సర్టిఫికెట్స్ ను ఎంపీపీ మరియు జడ్పిటిసి చేతుల మీదుగా ఉప్పరపల్లి పంచాయతీ సెక్రటరీ శివయ్య మరియు ఎంపీటీసీ సురేష్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నంగా పద్మజా రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, ఇఓపిఆర్డి మాలతి తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సీఐ సత్య బాబు



కార్వేటినగరం ఆగస్టు 23 (ప్రజాపాలన): సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సిఐ సత్యబాబు. కార్వేటినగరం లోని సర్కిల్ కార్యాలయానికి బుధవారం రోజున నూతనంగా సీఐ సత్తిబాబు పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ చంద్రశేఖర్ పదవి బదిలిలో భాగంగా తిరుపతి కి వెళ్లడంతో సత్తిబాబు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న మూడు మండలాల్లోచట్టవ్యతిరేకమైన చర్యలను అణచివేసేలా శాంతిభద్రతలను కాపాడి ప్రజలకు పోలీసులు పై నమ్మకం తో పనిచేస్తానని తెలియజేసారు.

# సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

**గుడివాడలో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కొడాలి నాని కృషి**



గుడివాడ ప్రజాపాలన,ప్రతినిధి: టిడిపి అధికారంలో ఉన్నన్ని రోజులు కళ్ళు మూసుకున్న ఆ పార్టీ నేతలు, ఇప్పుడు చిన్న చిన్న సమస్యల ఫోటోలు తీస్తూ మానసిక ఆనందం పొందుతున్నారని గుడివాడ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను మండిపడ్డారు. గుడివాడ 23వ వార్డు సత్యనారాయణపురం చిన్న రామాలయం రోడ్డులో 20 లక్షల గడపగడపకు నిదులతో నిర్మించనున్న సీసీ డ్రైన్ పనులకు గొర్ల శ్రీను భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. సత్యనారాయణపురంలో మూడుసార్లుగా కౌన్సిలర్ గా ప్రాతినిధ్యం వహించిన టిడిపి పెద్దాయన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చిన్న పని కూడా చేయకుండా కాలం గడిపాడని,ఇప్పుడేమో వర్షాలకు రోడ్లు మునిగిపోయాయనీ ఫోటోలు తీస్తూ ప్రచారం చేస్తున్నారని, వాళ్ళకు చేతకాక పోయిన తాము ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని గొర్ల శ్రీను అన్నారు.పట్టణంలోని కాలనీలా అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని నాయకత్వంలో 26కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు.గుడివాడ పట్టణ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు,డైరెక్టర్ జిల్లా సుధారాణి, 23వ వార్డు వైసిపి ఇన్చార్జ్ జిల్లా రఘుబాబు, సచివాలయాల కన్వీనర్లు అగస్త్యరాజు కృష్ణమోహన్, వీరిశెట్టి నరసింహారావు, వైసీపీ నేతలు సింగిరెడ్డి గగారిన్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

# బురద నీటిలో చదువుల తల్లి జిల్లా .. విద్యా శిక్షణ కేంద్రంలో బురద నీటితో విద్యార్థుల ఇక్కట్లు



కార్వేటి నగరం ఆగస్టు 23(ప్రజాపాలన): కార్వేటి నగరం లోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో భావితరాలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్న ఛాత్రోపాధ్యాయులు బురద నీటిలో నడుస్తూ, బురద కంపులో విద్యాభ్యాసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బురద కుంట పక్కననే విద్యార్థినుల వసతి గృహాలు ఉండడంతో దోమలు బెడదతో నిత్యం అనారోగ్య పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈ ఆవరణలో ఆదర్శ పాఠశాల నిర్వహిస్తున్నారు విరామ సమయంలో పిల్లలు ఆడుకోవడానికి బురదగుంటలో జారిపడ్డ సంఘటనలు కూడా చాలానే ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. అయితే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రతినిత్యం పర్యవేక్షిస్తున్నప్పటికీ కూడా పర్యవేక్షణ లోపం బాహాటంగా తెలుస్తోంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించి విద్యార్థి విద్యార్థునులను అనారోగ్యం పాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉంది.

# గడపగడప కార్యక్రమం నిర్వహించిన ఉపముఖ్యమంత్రి



కార్వేటి నగరం ఆగస్టు 23 (ప్రజాపాలన) పేదప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న జగనన్నను మళ్ళీ ఆశీర్వదించండి. ఉప ముఖ్యమంత్రి కార్వేటినగరం మండలం లోని కేఎం పురం పంచాయతీ పరిధి లో ఎంపీపీ లతా బాలాజీ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా కుల మతాలు భేదం లేకుండా నిరంతరం పేదల అభివృద్ధికై నిత్యం శ్రమించే వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. పేదలకు అనేక అభివృద్ధి పథకాలు తెచ్చిన వ్యక్తి మన ముఖ్యమంత్రి అని అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు . ఈ క్రమంలో డిప్యూటీ సీఎం మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించి కే.ఎం పురం పంచాయతీ పరిధిలోని గొల్లకండ్రిక,వత్తులూరు , కోటర్వేడు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ రైతు భరోసా, విత్తనాలు,మందులు, వైయస్సార్ పింఛన్ కానుక , అమ్మ ఒడి, డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ, జగనన్న ఇళ్ల పట్టా సంక్షేమ పథకాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు . లబ్ధి పొందని వారికి లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భారతి, కన్వీనర్ %జువీ% శేఖర్ రాజు, నాయకులు %జుఎ% చందు రాజు,లోకనాధ రెడ్డి , బాబు రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ యాదవ్, ధనంజయ వర్మ కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకరరెడ్డి లోకనాదరెడ్డి ఎంపీటీసీలు నాయకులు గ్రామప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇతనాల్ ప్యాక్టరీ పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో సుమోటో కేసు నమోదు



గోకవరం. ఆగస్టు 23 ప్రజా పాలన: మండల కేంద్రమైన గోకవరం ప్రెస్ క్లబ్ లో జగ్గంపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మరోతి శివ గణేష్ మీడియా సమావేశం నిర్వహించారు. గుమ్మల్ల దొడ్డి గ్రామంలో నిర్మాణం చేస్తున్న కాలుష్య పరిశ్రమ కు సంభందించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో 281/2023 మరియు 98/2023 సంఖ్యల తో సుమోటోగా కేసు నమోదు చేసి నట్లు శివ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజవర్గం లో జల వాయు కాలుష్యాలు నుంచి ప్రజా ఆరోగ్యాలు భవిష్యత్ తరాల ఆరోగ్యాలు కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పర్యావరణ పరిరక్షణ పోరాట యాత్ర నిర్వహిస్తున్నట్లు అన్నారు. గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో ప్రతి రోజూ 9 లక్షల కలుషిత వ్యర్థ జలాలను(200 టాంకర్ లు)విడుదల చేసే,ప్రతి రోజు 157 టన్నుల కార్బన్ డయాక్సైడ్ సుమారు 10 వేల వంట గాస్ సిలండర్స్ 2 లక్షల లీటర్ల ఈథైల్ ఆల్కహాల్ స్పిరిట్ లిడుర్ ఉత్పత్తి చేసే అసాగో ఈథైల్ ఆల్కహాల్(ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం వల్ల 30 నుండి 50 కిలో మీటర్ల రెడియస్ లో భూగర్భ జలాలు,ప్రాణ వాయువు కలుషిత అవుతాయని మరోతి శివ గణేష్ అన్నారు వేల కోట్ల ఆర్థిక సామర్థ్యము కలిగిన కార్పొరేట్ యాజమాన్యాలతో పోరాడే శక్తి ప్రజలే అందించాలని,నియోజక వర్గంలో ప్రతి కుటుంబం నుండి ఒక వ్యక్తి నెలలో ఒక్క రోజు పని దినాన్ని కాంగ్రెస్ పార్టీ పర్యావరణ పరిరక్షణ పోరాట యాత్ర కోసం కేటాయించాలని అభ్యర్థించారు.

# గోకవరంలో జనసేన క్రియాశీల సభ్యత్వాల కిట్లు పంపిణి...

**పాటంశెట్టి చేతుల మీదుగా సత్కారం..**



గోకవరం ఆగస్టు 23 ప్రజా పాలన: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అత్యంత విజయవంతంగా జరుగుతుంది. దీనిలో భాగంగానే గోకవరం మండలంలో ఇటీవల నమోదు చేసిన క్రియాశీలక సభ్యత్వాలు కిట్ల పంపిణీ కార్యక్రమం గోకవరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో సూర్య ఫంక్షన్ హాల్ నందు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పాటంశెట్టి సూర్యచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జన సైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ చాప కింద నీరులా విస్తరిస్తోందని, ఏ గ్రామానికి తాను పర్యటించిన ప్రజల వద్ద నుండి ఘన స్వాగతం లభిస్తుందని ఆయన అన్నారు.. పాటంశెట్టి సూర్యచంద్ర కు ఈరోజు ఇంతటి ప్రజాభిమానం దక్కిందంటే అది జనసైనికుల కష్ట ఫలితమేనని అభివర్ణించారు. జనసేన పార్టీ బలంగా ఉందని, జనసైనికులు అందరూ కలిసికట్టుగా కష్టపడుతున్నారని ఇదేవిధంగా రాబోయే ఎన్నికల్లో మరింత కష్టపడితే జగ్గంపేట నియోజకవర్గం లో జనసేన జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ గ్రాఫ్ అమౌంట్ పెరిగిపోయిందని అందుకే ఇతర పార్టీల నాయకులు జనసేన వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. జనసేన పార్టీ హౌస్ ఫుల్ బోర్డు పెట్టేంత అధిక సంఖ్యలో వలసలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం క్రియాశీల సభ్యత్వాలు అధిక సంఖ్యలో నమోదు చేయడానికి కష్టపడిన వాలంటరీలను పాటంశెట్టి సూర్యచంద్ర చేతుల మీదుగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం కేంద్ర మాజీ మంత్రివర్యులు, మెగాస్టార్, పద్మ విభూషణ్ డాక్టర్ కొణిదెల శివశంకర వరప్రసాద్ (చిరంజీవి) జన్మదినోత్సవాల్లో భాగంగా మెగా అభిమానులు నడుమ భారీ కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం. గాజంగం నాని, ప్రగడ ప్రభ, మహిపాల పాండురాజు, పదిలం మురళి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ విజయవంతం కాంక్షిస్తూ విద్యార్థుల ర్యాలీ




నూజివీడు, ఆగస్టు 23, ప్రజాపాలన ప్రతినిధి: చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ త్రివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా త్రివిధ విద్యా సంస్థల వ్యవస్థాపకులు సబ్బినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దీటైన సమాధానంగా చంద్రయాన్ ప్రయోగం ఉండబోతుందన్నారు. ఇప్పటివరకు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు అంతరిక్ష ప్రయోగాలలో ముందడుగు వేయగా వాటికి దీటుగా భారత్ పూర్తిస్థాయి దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో చంద్రయాన్ ప్రయోగం ఉండబోతుందన్నారు. చంద్రయాన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ ప్రయోగం విద్యార్థి లోకానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని, భారత్ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వంటి ఎందరో గొప్ప శాస్త్రవేత్తలు దేశానికి ఎంతైనా అవసరం ఉన్నదన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 24, ఆగష్టు 2023

# సర్కారీ సీట్ల అమ్మకం పాలకులు ఎవరిపక్షం?

'మీరుఇంజనీరింగ్ చదివిస్తారో, డాక్టర్ చదివిస్తారో.. లేదంటే కలెక్టర్ చదివిస్తారో మీ ఇష్టం. మీ పిల్లల్ని చదివించండి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఉచితంగా ఉన్నత విద్య అందిస్తాం.' ఇవీ విపక్ష హోదాలోను, అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ అన్న మాటలు. కానీ ఆయన అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ సీట్లను అమ్ముకుంటున్నారు. ప్రతిభ కలిగిన వారికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తున్నారు. మాట్లాడితే పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్న ముఖ్యమంత్రి ప్రభుత్వమే తీసుకున్న నిర్ణయం ప్రకారం పేదలకు వైద్య విద్య దూరమవుతూ, ఎంబీబీఎస్ కోసం రూ. కోటి వెచ్చించగలిగిన వారికి మాత్రమే సీటు అందుతోంది. అంటే ఈ ప్రభుత్వం ప్రతిభ కలిగిన పేదల పక్షాన ఉన్నట్టా లేక డాక్టర్ పట్టా కోసం కోటి రూపాయలు ఖర్చు చేయగల పెత్తందారుల ప్రయోజనాల కోసం ఉన్నట్టా?కొత్తగా ఐదు మెడికల్ కాలేజీల్లో 2023-24 నుంచి ప్రవేశాలకు ఎంసీసీ అనుమతించడంతో రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్ల సంఖ్య పెరుగుతుందని, ప్రతిభ ఉన్న వారికి అవకాశాలు పెరుగుతాయని అంతా ఆశించారు. కానీ ఏపీ ప్రభుత్వం అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభించడానికి ఒక్క రోజు ముందు జూలై 19న 107, 108 నెంబర్లతో కొత్త జీవోలు తీసుకొచ్చింది. వాటి ప్రకారం కొత్తగా ప్రారంభిస్తున్న మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం, విజయనగరం, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్ల అమ్మకానికి తెరలేపారు. ఆయా కాలేజీల్లో 150 మంది చొప్పున మొత్తం 750 సీట్లకు అనుమతి వచ్చింది. వాటిలో 15 శాతం ఆలిండియా కోటాలో అంటే 113 సీట్లు పోగా మిగిలిన 637 సీట్లను ఏపీలో కన్వీనర్ కోటా ఏ కేటగిరీలో రిజర్వేషన్లను అనుసరించి ప్రతిభ ఉన్న వారితో భర్తీ చేయాల్సి ఉంది. కానీ అనూహ్యంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రస్తుతం జనరల్ కేటగిరీలో కేవలం 50 శాతం అంటే 319 సీట్లు మాత్రమే మిగిల్చారు. 35 శాతం అంటే 223 సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో బీ కేటగిరీ సీట్లుగా మార్చారు. దానికి ఏడాదికి రూ.12 లక్షల చొప్పున ఫీజుగా ప్రకటించారు. మరో 15 శాతం సీట్లను అంటే 95 సీట్లు ఎన్నారై కోటాలో చేర్చారు. ఏడాదికి రూ.20లక్షలు ఫీజుగా జీవోలో పేర్కొన్నారు. అంటే ఎంబీబీఎస్ కోర్సు కోసం బీ కేటగిరీ విద్యార్థి సుమారుగా రూ.60లక్షలు, ఎన్నారై కోటాలో కోటి రూపాయలు చెల్లిస్తేనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు దక్కుతుంది.కేంద్ర ప్రభుత్వ ఎయిమ్స్ కూడా మంగళగిరిలో అందుబాటులోకి రావడంతో ఏపీలో 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వాటితో పాటుగా 2023-24లో ఏయూ పరిధిలో 20, ఎస్వీయూ పరిధిలో 14, స్టేట్ వైడ్ కాలేజ్‌గా విజయవాడ సిద్ధార్థ కాలేజ్‌ను కలుపుకుంటే మొత్తం 35 కాలేజీలకు అడ్మిషన్స్ జరుగుతున్నాయి. కొత్త కాలేజీలు తీసేస్తే పాత కాలేజీలన్నింటా ఆలిండియా కోటా సీట్లు పోగా మిగిలిన వాటిని మెరిట్ ప్రాతిపదికన కేటాయిస్తున్నారు. కానీ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ ఏడాది ప్రారంభమయ్యే కొత్త ఐదు కాలేజీల్లో మాత్రం మొత్తం సీట్లలో 85 శాతం ప్రతిభ ఉన్న వారికి దక్కాల్సి ఉండగా, కేవలం 42.5 శాతం అంటే సగం సీట్లు మాత్రమే మెరిట్‌కి దక్కుతున్నాయి. మిగిలిన సీట్లను ప్రభుత్వం అమ్మకానికి పెడుతోంది. ప్రైవేటు మెడికల్ కాలేజీల మాదిరిగానే ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో కూడా ప్రతిభకు కాకుండా పైసలున్న వారికే సీటు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ఏ కేటగిరీ అంటే ప్రతిభకు కేటాయిస్తుండగా, కొత్త ప్రభుత్వ కాలేజీల్లో మాత్రం ప్రైవేటు కాలేజీల కన్నా తక్కువగా మెరిట్ స్టూడెంట్స్‌కి సీట్లు ఇవ్వాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ప్రతిభను ఏ విధంగా పాతరేస్తున్నారో అర్థమవుతోంది. కొత్తగా ప్రారంభమవుతున్న మచిలీపట్నం మెడికల్ కాలేజీలో 150 సీట్లకు గానూ 22 సీట్లు ఆలిండియా కోటాలో పోతే మిగిలిన 128 సీట్లు వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ తరపున కన్వీనర్ కోటాలో ఏ కేటగిరీలో ఉండాలి. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీ-ఎ 7 శాతం, బీసీ-బి 10 శాతం, బీసీ-సి 1 శాతం, బీసీ-డి 7 శాతం, బీసీ-ఇ 4 శాతం కేటాయించాల్సి ఉంది. దానిని అనుసరించి ఎస్సీలకు 20 సీట్లు, ఎస్టీలకు 8 సీట్లు, బీసీ-ఎకి 9 సీట్లు, బీసీ-బికి 13, బీసీ-సికి ఒక్క సీటు, బీసీ-డికి 9, బీసీ-ఇకి 5 సీట్ల వరకూ సుమారుగా దక్కాలి. మొత్తం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కలిపి 64 సీట్లు రావాలి. అవి కాకుండా స్పోర్ట్స్, ఎన్‌సీసీ, పోలీస్ అమరవీరులు వంటి వివిధ రిజర్వేషన్ కోటాలో కూడా సీట్ల కేటాయింపు ఉంటుంది.కానీ ప్రస్తుతం జగన్ ప్రభుత్వ నిర్ణయం మూలంగా అదే మచిలీపట్నం మెడికల్ కాలేజీలో ఆలిండియా కోటా పోగా మిగిలిన 128 సీట్లలో 64 సీట్లను బీ, సీ కేటగిరీలుగా మార్చేశారు. వాటికి ఫీజులు నిర్ణయించారు. రిజర్వేషన్లు అమలు చేయబోమంటూ జీవోలో పేర్కొన్నారు. అంటే ప్రభుత్వ విద్యాసంస్థలో రిజర్వేషన్లు తొలగిస్తున్నట్టు ప్రభుత్వమే చెబుతోంది. దాని మూలంగా 64 సీట్లకు మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తుండడంతో కేవలం 32 సీట్లు మాత్రమే అంటే సగమే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కుతున్నాయి. నిత్యం నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీలు అంటూ మాట్లాడే ముఖ్యమంత్రి హయాంలోనే మొదటిసారి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో రిజర్వేషన్లు మాయమవుతున్నాయి.కొత్త మెడికల్ కాలేజీల్లో సీట్ల విక్రయానికి తెరలేపిన ప్రభుత్వం దానిని సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు అంటూ చెబుతోంది. దేశంలో ఇప్పటివరకూ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో కొత్త కోర్సులు ప్రారంభించిన చరిత్ర ఉంది. కానీ తొలిసారిగా పాత కోర్సులను కొత్త కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ అంటూ చెప్పడం జగన్ ప్రభుత్వానికే చెల్లింది. ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించే వరకూ కొత్త కోర్సులకు అయ్యే ఖర్చు విద్యార్థుల నుంచి వసూలు చేయడమే సెల్ఫ్ ఫైనాన్స్ విధానం. కానీ ఇప్పుడు ఏపీ ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు తమ ఘనతగా చెబుతోంది. అంటే ప్రభుత్వమే కాలేజీలు ఏర్పాటు చేసినట్టు అంగీకరిస్తోంది. ప్రభుత్వ కాలేజీల్లో పాత కోర్సులకు కొత్త పేరు పెట్టి సీట్ల విక్రయానికి శ్రీకారం చుట్టడం ప్రభుత్వ తీరుని తేటతెల్లం చేస్తోంది. మచిలీపట్నం మెడికల్ కాలేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వమే 60 శాతం నిధులు అందిస్తోంది. పిడుగురాళ్ల, అరకులో నిర్మాణంలో ఉన్న కాలేజీలకు కూడా నిధులు కేటాయించినట్టు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఏపీ ప్రభుత్వం కూడా కేంద్రం రూ.585 కోట్లు కేటాయించినట్టు పేర్కొంది. అంటే ప్రభుత్వ నిధులతో నిర్మించిన, ప్రభుత్వ సొమ్ముతో నిర్వహించే కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు ఏమిటి?ఈ ఏడాది దేశవ్యాప్తంగా 50 మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి అనుమతి వచ్చింది. అందులో ఏపీలో 5 కాలేజీలు ఉండగా, తెలంగాణలో 9 ఉన్నాయి. గడిచిన నాలుగేళ్లలోనే తెలంగాణలో 20 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తెచ్చారు.

# దళితులు నిరంతర పోరాట శక్తులు

భారతదేశం ఈనాడు ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక, సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు అయిన కూడా ఇంకా గిరిజనులపై వివక్ష, దళితులపై మరణకాండ స్త్రీలపై మారణహోమం జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం ఆర్.ఎస్.ఎస్. అనేది స్పష్టం. భారతదేశంలో మతోన్మాదాన్ని పెంపొందించటంలో ఆర్.ఎస్.ఎస్.పాత్ర గణనీయమైంది, దాని కుతంత్ర పూరితమైన వ్యూహమే 'రామ జన్మ భూమి – బాబ్రీ మసీద్‌ల' వివాదం. ఆర్.ఎస్.ఎస్. శక్తుల మతోన్మాద చరిత్రను మనం అర్థం చేసుకుంటే గాని ఈ దాడుల విషయం మనకు అవగతం కాదు. ఈ 70 యేళ్ళ స్వతంత్ర్య భారతంలో అది వర్ణ వ్యవస్థను పెంచి పోషించింది. కుల విద్వేషాలు రేపింది. అస్పృశ్యతా మారణ హోమాన్ని ఆచరించింది. ఈ హిందూ నియంతృత్వాన్ని భరించలేక దళిత బలహీన వర్గాల ప్రజలు శిక్కు, ఇస్లాం, క్రైస్తవ మతాలను స్వీకరించారనే సత్యాన్ని మీరు తెలుసుకోలేక పోతున్నారు. ఈ దాడుల వల్ల మైనార్టీ మతాలు పెరుగుతాయే తప్ప తగ్గవు. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ హిందూ, ముస్లిం, వివాదాలను శాస్త్రీయంగా పరిష్కరించకుండా, నిరంతరం తమ రాజకీయాల కోసం పెంచుతూనే వచ్చారు. ఆర్.ఎస్.ఎస్. ఎదుర్కోవాలంటే అంబేద్కర్ వాదం ఒక్కటే ప్రధానం అయినది. అంబేద్కర్ హిందూ మతోన్మాదాన్ని ఎదురించి పోరాడిన యోధులందరినీ మన ముందుకు తెచ్చాడు. ముఖ్యంగా బుద్ధుడు, సంత్ రవిదాస్, కబీర్, మహాత్మాపూలే, సాహు మహారాజ్ వంటి వారందరినీ ఆయన భారతదేశ సామాజిక విప్లవానికి, సాంస్కృతిక విప్లవానికి పోరాట శక్తులుగా ముందుకు తెచ్చారు. ఆర్.ఎస్.ఎస్. వ్యూహాలలో చాలా ప్రాధాన్యం అయినది కులం, కుల ఘర్షణలను పెంచడం, మత ఘర్షణలను పెంచడం వంటిది. ఇకపోతే ఈ హిందూ రాజ్య వాదుల అంతిమ లక్ష్యం సాయుధ హిందూ దళాల ద్వారా హింసాత్మకంగా సెక్యులర్ ముసుగులో వున్న ఈ హిందూ రాజ్యాన్ని కూల్చి హిందూ నియంతృత్వ రాజ్యాన్ని స్థాపించాలనేది అసలు వీరి లక్ష్యం. పైన మనం చర్చించిన దానిలోని సారభూతమైన అంశాలు ఏమంటే?

1. ప్రజల్ని మతోన్మాదులుగా రూపొందించటం
2. ప్రభుత్వ యంత్రాంగంలో చీలికలు తెచ్చి వారిలోని మతోన్మాద శక్తులను ఏకం చేయటం.
3. సాయుధ నియంతృత్వ దళాలను ఏర్పర్చటం. ఈ మూడు కార్యక్రమాల ద్వార రక్తపాతంతోనే రామరాజ్య స్థాపనకు వారు పూనుకుంటున్నారు.

బి.జె.పి.విశ్వహిందూ పరిషత్, ఆర్.ఎస్.ఎస్.ల కూటమి కేవలం ఓట్ల రాజకీయాల కోసమే ఈ వ్యూహం పన్నారనే భ్రమను వదిలించుకొని వారి సాయుధ వ్యూహాన్ని రక్తపాత రాజ్య నిర్మాణాన్ని అర్థం చేసుకొనవలసిన అవసరముంది. ఈ హిందూ మతోన్మాదులు ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని కోరడం లేదు. వీరి హిందూ రాజ్యం నియంతృత్వమైంది. అందుకే వారు ఈనాడు కోర్టులను, చట్టాలను పరిగణలోకి తీసుకోకుండా వారి పద్ధతిలో వారు ముందుకెళ్ళుతున్నారు. వీరి మత నియంతృత్వ పోకడలను వ్యతిరేకించే కలెక్టర్లను, పోలీసు అధికారాలను, జడ్జీలను వారు వేధిస్తూ, దాడులు చేస్తూ భయం కంపితులను చేస్తున్నారు. హిందూ మతోన్మాద సాయుధ దళాలకి ప్రభుత్వ యంత్రాంగలోవున్న మతోన్మాదులకి సయోధ్య కుదిర్చారు. హిందూ సాయుధ అరాచక దళాలకు ప్రభుత్వ యంత్రాంగం నుండి కూడా రక్షణ వలయాన్ని రూపొందించు కోగలిగారు. ఆర్.ఎస్.ఎస్. మూలాలను అర్థం చేసుకోకుండా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మనం ప్రతిఫలింప చేయలేము. భారత రాజ్యాంగం పూర్తిగా మనుస్మృతికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడింది. భారత రాజ్యాంగంలో ప్రధానమైనది "సమానత్వపు హక్కు" అది నిరంతరం ఉల్లంఘించబడుతుంది. అది ఆర్.ఎస్.ఎస్. రాజ్యాంగాన్ని నిరంతరం విధ్వంసం చేయాలనే ప్రయత్నంలోనే ఉంది. అందులో భాగమే. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండ నిజంగా మణిపూర్‌లో హక్కులను కాలరాయడం వెనుక ఆర్.ఎస్.ఎస్. కార్పోరేట్ హస్తం ఉంది. ముఖ్యంగా ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై హత్యాచారం చేసిన ఘటన భారతదేశం ప్రపంచ మానవ హక్కుల వేదిక ముందు తలవంచింది. ప్రధాని మోడీ కూడా ఈ అత్యాచారానికి బాధ్యత వహించవలసిన విషయం గురించి ఆయన ఆర్.ఎస్.ఎస్. వాదిలానే వ్యవహరించాడు. ముఖ్యంగా సుప్రీం కోర్టు కలుగజేసుకున్నాకే మోడీ మాట్లాడాడు. ఈ విషయంగా సామాజిక విశ్లేషకులు ఇలా వ్యాఖ్యానిస్తారు. మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం ఏ చర్యా తీసుకోకపోతే మేమే ఏదో ఒకటి చేయాల్సి వస్తుంది అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ బుధవారం వ్యాఖ్యానించి వుండే వారు కారేమో, సుప్రీం కోర్టులో మణిపూర్ వ్యవహారం ప్రస్తావనకు రాకపోతే మోదీ నోటికి వేసిన తాళం ఖచ్చితంగా తెరుచుకునేది కాదు. అదీకాక గురువారం పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అవుతున్నందువల్లే మోదీ ఈ విషయాన్ని ప్రస్తావించనట్టున్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించింది. మే 4వ తేదీన ఈ విషయంలో ఎఫ్.ఐ.ఆర్. దాఖలైంది మే 18న. అయినా ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు చీమ కుట్టినట్టయినా అనిపించలేదు. కానీ మే నాలుగన మహిళల మీద అత్యాచారం జరిగిందన్న వీడియో ప్రచారంలోకి రావడానికి కనీసం నెలరోజుల ముందు హక్కుల కోసం పోరాడే మహిళలు జాతీయ మహిళా కమీషన్ అధ్యక్షురాలు రేఖా శర్మను హెచ్చరించారు. మణిపూర్‌లో నెలకొన్న అల్లకల్లో పరిస్థితి గురించి ఆ కార్యకర్తలు అనేక ఉదంతాలు కూడా చూపించారు. ఆ సామాజిక కార్యకర్తలు రేఖా శర్మకు అపహరణలు, కొట్టి చంపడం, దహనాలు, హత్యల గురించి సమాచారం ఇచ్చారు. కానీ జాతీయ మహిళా కమీషన్ తనంత తాను మణిపూర్ పరిస్థితిని పరిగణలోకి తీసుకోవడానికి కూడా ఇద్దరు మహిళల మీద హేయమైన అత్యాచారం వీడియో బయటకు రావాల్సి వచ్చింది. ఈ ఇద్దరు మహిళా సామాజిక కార్యకర్తలు మహిళా కమీషన్ అధ్యక్షురాలు రేఖా శర్మకు లేఖ రాశారు. ఇకపోతే హక్కులను సంరక్షించాల్సిన ప్రభుత్వాలే వాటిని భక్షిస్తున్న ఉదంతాలు పెచ్చుపెరుగుతున్న రోజులివి. ఉక్కు కవచంగా ఉండాల్సిన మానవ హక్కులకు తూట్లు పొడిచే శక్తులు పెట్రేగుతున్న తరుణమిది. స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ వున్నాయా అని కాగడా పెట్టి వెతకాల్సిన పరిస్థితి. ఎక్కడికక్కడ హక్కుల ఉల్లంఘనలే తప్ప ఎదుటి వ్యక్తి హక్కును గౌరవించాలన్న కనీస స్పృహ కనుమరుగైంది. మానవ, పౌర, ప్రజాస్వామిక...... పేర్లు ఏదైనా అన్ని హక్కులకూ కావలసింది పరిరక్షణే.. వాటి నిరాకరణ, అతిక్రమణ ఎదురయ్యే ప్రతీసారీ ప్రతిఘటన తప్పదు. ఉన్న హక్కుల కోసం ఆరాటం, కొత్తవాటి గురించి పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. మనషి మనిషిగా జీవించేందుకు, తన జీవితాన్ని మరింత మెరుగుపరచుకునేందుకు హక్కులు అవసరం. వాటి అణచివేతకు ఎవరు ప్రయత్నించినా ఎదురించటం అనివార్యం. ఇకపోతే అసలు జరిగిందేమిటంటే మణిపూర్ వ్యవహారాన్ని ప్రధాన మంత్రి మోదీ ప్రస్తావించడం యథాలాపంగానే జరిగింది. కనుక అక్కడ కొనసాగుతున్న విచ్చలవిడి హింసాకాండ గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. శాంతియుతంగా మెలగాలని కనీసం మణిపూర్ ప్రజలకు విజ్ఞప్తి అయినా చేయలేదు. మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమైన మే 3వ తేదీన మర్నాడు ఇద్దరు మహిళలను నగ్నంగా పరేడ్ చేయించి అత్యాచారం చేశారన్న సమాచారం బుధవారం అందించి. దానికి సంబంధించిన వీడియో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ఆ తరవాతే మోదీ ఇది భయంకరమైన సంఘటన అన్నారు. దోషులను శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మెజారిటీ వర్గమైన మెయితీలను కూడా గిరిజనులుగా పరిగణించాలని కోరడంతో అగ్గి అంటుకుంది. ఈ వాదనకు బీజేపి అండ వుంది. మణిపూర్‌లో గిరిజనులైన కుకీల మీద దాడులు జరుగుతున్నా మోదీ కానీ, బి.జె.పి.కానీ నోరు విప్పలేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వుంటే మెరుగైన పరిస్థితి వుంటుందన్న బిజేపి నిరంతర ప్రచారంలోని డొల్లతనం మణిపూర్‌లో బాహాటంగా రుజువైంది. దీని గురించి మోదీ ప్రస్తావించలేదు. మణిపూర్ హింసాకాండ శూన్యంలో జరుగుతోందని నమ్మించే ప్రయత్నం జరుగుతోంది. ఇకపోతే జాతీయ మహిళా కమీషన్ విషయానికి వద్దాం. జూన్ 12న నార్త్ అమెరికన్ మణిపూర్ ట్రైబల్ అసోసియేషన్, ఇద్దరు మణిపూర్ మహిళా కార్యకర్తలు రాసిన లేఖ ఒకటి కమీషన్‌కు చేరింది. "మే నెల నాలుగవ తేదీన కాంగ్పోకీ జిల్లాలోని బి.ఫైనామ్ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేశారు. నగ్నంగా ఊరేగించారు. కొట్టడం మాత్రమే కాకుండా చుట్టుముట్టిన వైతేయిమూక బహిరంగంగా మానభంగానికి పాల్పడింది. రాష్ట్రానికి చెందిన పోలీసులు ప్రేక్షకుల్లా వుండిపోయారు. ఇద్దరు బాధితులు చురాచాంద్‌పూర్ జిల్లా శరణార్థి. శిబిరాల్లో వున్నారు. నిజానికి పోలీసుల నిర్లక్ష్యం అతిగా వుంది. ఇది కారంచేడు, చుండూరులో కూడా ఎక్కువ జరిగింది. బాధిత మహిళల్లో చిన్న వయసు మహిళ 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ప్రతినిధితో, 'దుండగుల గుంపు మా వూరిపై దాడి చేస్తున్నప్పుడు పోలీసులు అక్కడే వున్నారు" అని చెప్పింది. దీనర్థం మనల్ని రక్షించాల్సిన వాళ్లే అక్కడ నిలబడి మౌన ప్రేక్షకులయ్యారా? "పోలీసులే మమ్మల్ని వారికి (దుండగులకు) అప్పగించారు.". అని కూడా ఆ అమ్మాయి వాపోయింది. అంటే, తక్కువ సంఖ్యలో వున్నా సరే, పోలీసులు బలహీనంగా చేతులెత్తేశారు అని అర్థమా? అరాచక శక్తుల దాడి నుంచి పోలీసులు మహిళలను రక్షించలేదు సరికదా, వారు వారి భద్రత, ప్రాణాల సంగతి మాత్రమే చూసుకున్నారు. మనం వారి నుంచి ఆశించేది అది కాదు కదా? భారతదేశం అసలు గిరిజనులది. ఒక గిరిజన స్త్రీ ఈ రోజున రాష్ట్రపతిగా వుంది. వారికి త్రివిద దళాలు సెల్యూట్ చేస్తున్నాయి. ఒక పక్క గౌరవం ఇస్తూనే మరో ప్రక్క గిరిజన మహిళలను వెంటపడి వేటాడటం, మానభంగం చేయటం, చూస్తుంటే ఇది గిరిజనులపై, దళితులపై, స్త్రీలపై, బహుజనులపై చేస్తున్న దాడుల వెనుక ఆర్.ఎస్.ఎస్. కుట్రలు దాగి వున్నాయి. ఆర్.ఎస్.ఎస్. మొదటి నుంచి కూడా దళిత బహుజనులకు వేటాడటంలో పౌరాణిక పాత్రలు నిర్వహిస్తుంది. అర్జునుడు కాండవ దహనం చేసి నాగుల్ని నాశనం చేసిన ఉదంం మనకి గుర్తు వస్తుంది. అన్నీ అశ్వమేధ యాగాలలోనూ దళిత గిరిజన రాజ్యాలను విధ్వంసం చేసినట్లే సామ్రాజ్యాలను నిర్మించినట్లే ఈనాడు బి.జె.పి. గిరిజనులు నివసించే ప్రాంతాలన్నింటిలో విధ్వంసాలు సృష్టించి మారణకాండలు సృష్టించి గిరిజన ప్రాంతాలను తవ్వకాలకు (బాక్సైట్, గ్రానైట్) అప్పగించాలనేది దుర్వ్యూహం. అయితే గిరిజనులు అనేక సామ్రాజ్యాలను పాలక వర్గాలను, ఆధిపత్యాలను ఎదురించి తమ అస్థిత్వాన్ని నిలుపుకుంటూ వస్తున్నారు. మణిపూర్ పోరాటంలో కూడా అంతిమ విజయం గిరిజనులదే! మహిళలు, దళితులు, బహు జనులు, వామపక్షాలు పౌరహక్కుల సంఘాలు, మానవ హక్కుల సంఘాలు అంబేద్కర్ మార్గంలో రాజ్యాంగ స్ఫూర్తితో పోరాడాల్సిన, చారిత్రక సందర్భమిది. అంబేద్కర్ మార్గంలో నడుద్దాం..



డాక్టర్ కత్తి పద్మారావు.
9849741695.

# సారాంశ్

పోతే పోయింది యవ్వనం
జీవితం మైదానంలోకి ప్రవేశించింది
ఇప్పుడు హృదయం
అవికార శోభితం

పోతున్నప్పుడే కొంత తెలిసింది
ఇవాళ పూర్తిగా అంతర్ధానమయ్యింది.


ఒకప్పుడు పొగరు దానికి చుట్టం
అతి విశ్వాసం అనుంగు నేస్తం
కాలర్ ఎగరేసే ఉడుకు రక్తం దాని
సమస్తం

ఒక యువ కిశోరం
ముగ్గులా మలుపులు తిప్పుతూ
వాహనాన్ని పరిగెత్తించే దృశ్యం
మరొకడు వెడల్పైన కాల్వను
అవలీలగా దాటే సాహసం!

ఇదంతా బాగానే వుంది గాని
వృద్ధులను ముసలి వాళ్లు అని
ఈసడించే విడ్డూరం
చేతి కండలను ప్రదర్శిస్తూ
మురిసిపోయే విచిత్రం!

నిజమేజి
వయస్సే సగం సొగసు
అయితే వయసూ మనసూ
ఒక నిష్పత్తిలో ఎదగని అక్రమోన్మీలనం.

బలం పెరిగే క్రమంలో
సంస్కారం తగ్గటం ఒక వక్రగతి
అపరిణతి
అవగాహన లేని లోకరీతి.



యవ్వనం పోతే పోయింది గాని
గోరువెచ్చని రక్త చాలనంతో
ఇతరుల పట్ల
కొంచెం ప్రేమ కొంచెం దయ
కించిత్ త్యాగం మేల్కొన్నాయి
మానవత్వం గురించి
ఆలోచించే తీరిక దొరికింది!

పోతే పోయింది యవ్వనం
ఇప్పుడు ఇంటి నిండా
బహుళ సార్థక జీవితం
నిత్య సారాంశ గీతం
నో రిగ్రెట్స్!

- డాక్టర్ ఎన్.గోపి



ప్రజాపాలన ప్రతినిధి: ఆమదాలవలస మండలం పూజారిపేటలో బుధవారం ఎస్.ఎస్.టి స్వచ్ఛంద సంస్థ వారు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆన్లైన్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.ఎఫ్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్, రామారావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 253 కళాశాలల్లో 94,580 మందికి ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు

### ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి



ప్రజాపాలన ప్రతినిధి: ఎపి ఇఎపిసెట్ ఇంజనీరింగ్ ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి బుధవారం 253 కళాశాలల్లో 94, 580 మందికి సీట్లు కేటాయించినట్లు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ , ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కన్వీనర్ కోటాలో మొత్తం 1,21,306 సీట్లు ఉండగా, తొలి విడత కేటాయింపులు పోనూ మిగిలిన 26,726 సీట్లను తదుపరి కౌన్సిలింగ్ లో భర్తీ చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,00,986 మంది విద్యార్థులు 31,36,318 ఆప్షన్లను నిర్దేశించుకోగా నిబంధనల మేరకు అయా కళాశాల్లో సీట్లు కేటాయించామని నాగరాణి వివరించారు. 26 విశ్వవిద్యాలయ కళాశాలలకు గానూ 7,455 సీట్లు, 221 ప్రవేటు కళాశాలల్లో 1,09,748 సీట్లు, ఆరు ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 4,103 సీట్లు భర్తీ చేసామన్నారు. 530 సీట్ల భర్తీకి సంభందించి క్రీడా ప్రాధికార సంస్థ నుండి జాబితాలు రానందున ఆ కేటాయింపులు జరపలేదని, త్వరలోనే భర్తీ చేస్తామని కన్వీనర్ పేర్కొన్నారు.

## ఎపీఎండీసీ మోడల్ స్కూల్లో మధ్యాహ్నం భోజన ప్రారంభం



రైల్వే కోడూరు :ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేటలో ఉన్న ఏపీఎండిసి మోడల్ స్కూల్లో 6 వా వార్షికోత్సవం సందర్భంగా ఎంపీ ,ఎమ్మెల్యే, ఇచ్చిన మాట ప్రకారం స్కూల్లో కనీస వసతులు లేకున్నా ఈరోజు మధ్యాహ్నం భోజనం ప్రారంభించడం జరిగింది ఈ భోజనాన్ని తిన్న పిల్లలు మంచి భోజనం అందించారని సంతోషిస్తున్నారు పిల్లల తల్లిదండ్రులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మధ్యాహ్నం భోజనం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రారంభించినందుకు ఎంపీ ,ఎమ్మెల్యే ,మా అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎండీవీ %ఎజూశీ% సుదర్శన్ రెడ్డి , రేవతి మరి కొందరు పాల్గొన్నారు

## అటవీ శాఖకు మాయని మచ్చలా బీట్ ఆఫీసర్




పలమనేరు :ప్రజాపాలన ప్రతినిధి: పలమనేరు మండలం కొలమాసనపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గతంలోనూ అవినీతి అక్రమాలకు పాల్పడి సస్పెన్షన్ తర్వాత కొలమాసనపల్లి ఫారెస్ట్ బీట్ లో విధులు నిర్వహిస్తున్నాడు. సస్పెన్షన్ వేటుపడిన అతని తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. సస్పెన్షన్ తర్వాత కూడా కొలమాసనపల్లి బీట్ లో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అటవీ ప్రాంతాన్ని పేకాట స్థావరాలుగా మార్చిన పాత్రధారుడు కూడా ఇతడే. పేకాట రాయుళ్లు దగ్గర నుండి ప్రతినెల పెద్ద మొత్తంలో డబ్బులు దండుకున్నట్లు ఆధారాలు కూడా ఉన్నాయి. ఈ ఫారెస్ట్ అధికారికి ఒక నమ్మిన బంటు ఉన్నాడు అతను కూడా ఒకప్పటి పేకాట నిర్వాహకుడే. అతన్ని వెంటబెట్టుకుని రైతుల వ్యవసాయానికి అవసరమైన పొడవాటి కొమ్మలను అటవీ ప్రాంతం నుంచి తీసుకొచ్చి స్థానిక రైతులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ రకమైన కథనాలు కూడా గతంలో చాలాసార్లు వార్త పత్రికల్లో రచించారు. అంతేకాకుండా ఈ బీట్ లో వేటగాళ్లకు కొదవేలేదు. ప్రతి వారం క్రమం తప్పకుండా వేట మాంసాన్ని పక్క గ్రామాలలో కూడా విక్రయిస్తున్నారు. ఇవన్నీ కూడా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కనుసనల్లోనే జరుగుతున్నాయి అని ఉన్నతాధికారులందరికీ తెలిసినప్పటికీ ఏ ఒక్కరూ అతనిపై చర్యలు తీసుకోవడం లేదు. కొలమాసనపల్లి అటవీ ప్రాంతంలో జరిగే అవినీతి బహుశా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కడ జరిగి ఉండదు. ఈ మధ్యనే ఇదే బీట్ పరిధిలోని జంగాల అగ్రహారం అటవీ ప్రాంతంలో కొంతమంది రైతులు అక్రమంగా అడవిలోని చెట్లను నరికి తీసుకెళ్తుంటే సాక్షాత్తు రేంజ్ ఆఫీసర్ పట్టుకున్నారు. అప్పుడు కచ్చితంగా రేంజ్ ఆఫీసర్ అక్రమాలకు పాల్పడుతున్న బీట్ ఆఫీసర్ పై చర్యలు తీసుకుంటారని అందరూ భావించారు. అయితే అలా జరగలేదు రైతులకు 15000 జరిమానా విధించి,అలాంటి వారిని ప్రోత్సహించి వారి వద్ద నుంచి డబ్బులు దండుకుంటున్న అవినీతి గార్డుని గాలికి వదిలేసారు. డీఎఫ్ఓ గారు ఈ అవినీతి అధికారిపై చర్యలు తీసుకోమని పలుమార్లు పలమనేరు అటవీ శాఖ అధికారులకు సూచించిన ఏ ఒక్కరూ అతనిపై చర్యలు తీసుకోలేదంటే అతను చేసిన అవినీతి కార్యక్రమాల్లో వీరి హస్తం ఏదైనా ఉందా అనే విషయంపై ఉన్నతాధికారులు ఆరా తీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మామిళ్ళ అనిల్ నాయుడు జన్మదిన వేడుకలు



ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా జిల్లా గన్నవరం పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,యువనేత నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా గన్నవరంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఇంచార్జి గా వ్యవహరిస్తున్న గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు,యువనేత యరపతినేని నిఖిల్ చేతుల మీదగా మరియు కాన్వాయ్ గ్రూప్ ఆధ్వర్యంలో విజయవాడలో పిడుగురాళ్ల మండలం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన పిడుగురాళ్ల మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మామిళ్ళ అనిల్ నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ 3 విజయోత్సవ సంబరాలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: చంద్రయాన్ విజయవంతమైన సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు జనంలో మనం స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ పొదిగింటి నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనంలో మనం స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ పొదిగింటి నాగరాజు మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ ఆదేశాల మేరకు చంద్రయాన్ -3 విజోత్సవం సందర్భంగా వాంబే కాలనీ జంధ్యాల దక్షిణామూర్తి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్కూల్ సెంటర్లో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రం లాండర్ సురక్షితంగా చంద్రుడిపై కాలు మోపిన నాలుగో దేశం భారత దేశం అని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం అగ్రస్థానంలో నిలవడం గొప్ప అంశం అని పేర్కొన్నారు. ఈ విషయం భారతదేశం ప్రజలందరు గర్వించదగ్గ అంశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వైసిపి కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్లమిల్లి



అనపర్తి ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల నాయకులు.

## చిరంజీవి జన్మదిన వేడుకలు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయం నందు చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా శ్రమనే ఆయుధంగా, సాధారణ స్థాయి నుండి అసాధారణ స్థాయి కి ఎదిగి సేవే లక్ష్యం గా ప్రేమే మార్గం గా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ లు ప్రారంభించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్.. పద్మభూషన్ డాక్టర్ కొణిదల చిరంజీవి గారి పుట్టినరోజు సందర్భంగా చిన్న పిల్లలతో కేక్ కటింగ్ మరియు పేద పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాశం సుజాత, మాకినీడు నీరజ డివిజన్ ప్రెసిడెంట్లు, తూర్పు నియోజకవర్గం పోతురెడ్డి అనిత రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జనసేన పార్టీ, యెనుముల ఆదినారాయణ మూర్తి గారు, గొల్లపూడి - జనసేన పార్టీ సెక్రటరీ. సీనియర్ జర్నలిస్ట్ ఆర్.టి.ఐ ఆక్ట్ మీడియా, మన ఆరోగ్యం ఎడిటర్ వలవల రాంబాబు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్,చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్ టీమ్ జి.వి రావు, కిరణ్, అర్జున్, ఈశ్వర్, రాము తదితరులు మరియు న్యూ జనరేషన్ ఆర్గనైజషన్ కార్యాలయం ఇన్చార్జ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనముగా నిర్వహించడమైనది. ముందుగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ది.23-08-1872 వ తేదిన జన్మించారు అని, అంతేకాకుండా ఆయన స్వాతంత్ర్య సమరయోదుడు అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిర్ణయాత్మక పోషించారు. మద్రాసు లో సైమన్ కమిషన్ కు వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని బిరుదు నూ పొందినారు అని తెలిపారు. ఈ కార్యక్రమము నందు మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## నిరుపేద వృద్ధ దంపతులకు చేయూతనందించిన స్ఫూర్తి సేవా సమితి



ప్రజాపాలన ప్రతినిధి: వృద్ధా ప్యం లో ఉన్న వృద్ధు లను ఆదరిం చాలని, ఇబ్బం దుల్లో ఉన్న వృ ద్ధులకు సహాయ సహకారాలు అందించాలని స్ఫూర్తి సేవా స మితి వ్యవస్థాపక అధ్యక్షుడు సీసం గుంతల మధు ప్రజలను కోరారు. నంద్యాల జిల్లా, డోన్ పట్టణం కొండపేటలో ఒక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న సుంకయ్య లక్ష్మీదేవి అనే నిరుపేద వృద్ధ దంపతులకు స్ఫూర్తి సేవా సమితి సభ్యులు ఒక బియ్యం ప్యాకెట్టు, ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను వృద్ధులకు అందించారు. ఈ వృద్ధుల దీనస్థితి గురించి చెప్పిన వెంటనే స్పందించి సహాయం అందించిన స్ఫూర్తి శ్రేయోభిలాషులు, డోన్ పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి జయన్నకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం పొందిన వృద్ధులు, స్ఫూర్తి సేవా సమితి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్ఫూర్తి మధు , రాము, వెంకటేష్, బొందిమడుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో బెల్ట్ షాపుల జోరు

ఆళ్లగడ్డ, : రాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధంలో భాగంగా ప్రైవేటు మద్యం దుకాణాలు తొలగించి ప్రభుత్వ మద్యం దుకాణాలను నిర్వహిస్తుంది. మద్యపాన నిషేధం పేరుతో మద్యం రేట్లు భారీగా పెంచినప్పటికీ ఎట్టకేలకు మళ్లీ మద్యం ధరలు తగ్గించారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకాలో ప్రభుత్వ మద్యం షాపులను నిర్వహిస్తున్న సిబ్బందిపై అవినీతి ఆరోపణ వెలుగుతున్నాయి. అక్రమార్జన కోసం ప్రభుత్వ మద్యాన్ని యదేచ్ఛగా నిత్యం బెల్టు షాపులకు పంపిణీ చేస్తున్నారని మద్యం ప్రియులు పలువురు ఆరోపిస్తున్నారు. క్వాటర్ మద్యానికి 20 రూపాయల నుండి 30 రూపాయలు దాకా అదనంగా తీసుకొని కావాల్సినంత ప్రభుత్వ మద్యాన్ని బెల్టు షాపులకు తరలిస్తున్నట్లు తెలిసింది. ఈ విధంగా నిత్యం వందల కొద్ది బాటిళ్లు బెల్ట్ షాపులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు బహిరంగంగానే వినవస్తున్నాయి. ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలకు మద్యం ప్రియుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. దీనిని అవకాశంగా తీసుకున్న సిబ్బంది అక్రమార్జన కోసం బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తూ నిత్యం వేలాది రూపాయలను దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆళ్లగడ్డ పట్టణంలో బెల్టు షాపులను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మొక్కుబడిగానే అమ్మకాలు జరుగుతుండగా బెల్టు షాపుల్లో మాత్రం రేయి పగలు అమ్మకాలు జోరుగా నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. బెల్టు షాపుల్లో క్వాటర్ కు 50 రూపాయలు అదనంగా చెల్లించి మద్యం కొనుగోలు చేయాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇలా సిబ్బంది బెల్టు షాపులను ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. నిత్యం ఏదో ఒక సమయాల్లో మద్యం లేదని, స్టాకు రాలేదని సాకులు చెబుతూ మందుబాబులను వెనక్కి పంపడం పరిపాటిగా ఇక్కడ జరుగుతుంది. సిబ్బంది చేతివాటం దెబ్బకు గల్లీ గల్లీలో బెల్ట్ షాపులు వెలిశాయి. ఇదంతా అధికారులకు తెలియనిది ఏమీ కాదు. అంతేకాకుండా పండగలకు పబ్బాలకు బెల్ట్ షాపుల నుండి అధికారులు మద్యం తీసుకు వెళుతున్నారని విమర్శలు రావడం కడు శోచనీయం. అప్పుడప్పుడు నామమాత్రపు మొక్కుబడిగా అధికారులు దాడులు చేసి కేసులు పెడుతుండడంతో బెల్టు షాపు నిర్వాహకుల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. ప్రభుత్వ మద్యం దుకాణం సమీపంలో ఉన్న బెల్టు షాపుల్లో మద్యం బ్లాక్ లో అమ్ముతున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ మద్యం దుకాణం పట్టణాల్లో అయితే ఉదయం 11 గంటలకు తీసి రాత్రి పది గంటల వరకు అని నిబంధనలు చెబుతున్నాయి. అయితే రాత్రి మద్యం కొరతను ఆసరా చేసుకున్న బెల్ట్ షాపుల యజమానులు షాపులోని ఉద్యోగులు అండదండలతో యదేచ్ఛగా బాహాటంగానే రాజసంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. బెల్టు షాపుల్లో అమ్మకాలలో లాభాలను చూసిన పలువురు చిన్న అంగళ్ళ యజమానులు సైతం ఆదాయ వనరు బాగా ఉందని ప్రతి గ్రామంలో మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన గొంది గొందిలో సందు సందులో బెల్ట్ షాపులు నడుపుతూ ప్రత్యేక ఆదాయం గడిస్తూ ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా ఎక్సైజ్, సెబ్ పోలీస్ అధికారులు నిద్రపోతున్నారా ? నిద్ర నటిస్తున్నారా ? అని పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని గ్రామాల్లో బెల్టు షాపులు నడుపుతూ ప్రభుత్వ మద్యం దుకాణాలకు ధీటుగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల నుండి వచ్చిన స్టాక్ వచ్చిన రోజు నుండి మరుసటి రోజు మధ్యాహ్నం వరకు ప్రధాన బ్రాండ్లు మద్యం కేసులు రాత్రికి రాత్రే స్కాన్ చేసి బిల్లులు కొడుతూ బెల్టు షాపు వారికి సప్లై అందజేస్తున్నారని ఒక్కొక్క 180ఎంఎల్ బాటిల్ మీద 20 నుండి 30 రూపాయల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా ప్రధాన కంపెనీలో అయినా కింగ్ ఫిషర్ నాకౌట్ బీర్లు, మ్యాన్షన్ హౌస్ క్వాటర్ ఫుల్ బాటిల్స్ కూడా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారని మందు బాబులు ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వ మద్యం షాపుల్లో తినుబండరాల షాపులు**

ప్రభుత్వ మద్యం షాపుల్లో ఎటువంటి తినుబండారాల షాపులు ఉండకూడదని, అలాగే షాపుల్లో మద్యం సేవించకూడదని నిబంధనలు ఉన్నప్పటికినీ ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షణ చేసి సబ్ అధికారుల అనుమతితో ప్రతి ప్రభుత్వ మద్యం షాపులో తినుబండారాల షాపులను ఏర్పాటు చేస్తూ ఉన్నా వారికి అనుమతుల రూపంలో అక్రమార్జనకు పాల్పడుతున్నారని, షాపుల అనుమతి రాని వారి ఆవేదనలో తెలుస్తుంది.

## ఏపీ సీ.ఎస్ జవహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



అమరావతి ఆగస్టు 23 ప్రజా పాలన ప్రతినిధి:అమ రావతి వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సి.ఎస్) కే.యఎస్ జవహర్ రెడ్డిని ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అ రుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారుఈ సం దర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను, డిమాం డ్లను సి ఎస్ జవహర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెల్లి ప లు అంశాలపై ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కు మార్ గారు చర్చించారు. అనంతరం సిఎస్ జవహర్ రెడ్డిని శాలువతో సత్కరించారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 23 (ప్రజాపాలన ప్రతినిధి.)వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం లో ముఖ్య అతిథులుగా బాపట్ల ప్రకాశం పల్నాడు జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పాల్గొన్నారు. బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని %ూ%1 కన్వెన్షన్ లో రెండు రోజులు పాటు నిర్వహించే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు నరసరావుపేటకు విచ్చేసిన పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, వై.యస్.ఆర్.సీ.పీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి కి చిలకలూరిపేట రోడ్డులోని ఘన స్వాగతం పలుకుతున్న లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావులి పలువురు ప్రజాప్రతినిధులు.అనంతరం విజయ సాయి రెడ్డి గ అధ్యక్షతన జరిగిన పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ సమీక్ష సమావేశంలో సహచర ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలుతో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు లినరసరావుపేట నియోజకవర్గం పరిశీలకులు, మైనారిటీల సంక్షేమ సలహాదారులు షేక్ మెహ్మద్ జియాఉద్దీన్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చలో విజయవాడను జయప్రదం చేయండి




నందిగామ ఆగస్టు 23 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికు లు సమస్యలు పరిష్కరించాలనిఆగస్టు 24 తేదీన ఛలో విజయవాడ లో జరిగే ధర్నా జయప్రదం చే యాలని సిఐటియు మండల కార్యదర్శి కే గోపాల్ ప్ర కటనలో తెలియజేశారుమున్సిపల్ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలనిఅన్ని విభాగాల్లో పని చేసే కార్మికులందరికీ పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ విభాగంలో కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలనిపారి శుద్ధ్యం ఇంజనీరింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలన్నారుఈ కార్యక్రమంలో మున్సి పల్ వర్కర్ యూనియన్ నాయకులు అధ్యక్ష కార్య దర్శులు సలికేటి నరేష్ ,దాసవారపు సైదా, కండెల శ్రీనివాసరావు ,పత్తిపాటి రమేష్ ,రవి, ఎం రవి, బ్రహ్మం ,వెంకటరత్నం, దాసు ,మెకాయేలు ,తదితరులు పా ల్గొన్నారు.

## ఘనంగాఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి



నందిగామ ఆగస్ట్ 23 ప్రజా పాలన ప్రతినిధి రెవెన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయం నందు రెవెన్యూ డివిజన్ అధికారి . రవీంద్ర రావు సుప్రసిద్ధ స్వా తంత్ర్య సమర యోధులు , ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 151 వ జయంతి రోజునఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లుఅర్పించారుఈ కార్యక్రమం లో కార్యాల యు సిబ్బంది పాల్గొన్నారు

# బీసీల ద్రోహి చంద్రబాబు: అంబటి రాంబాబు



సత్తెనపల్లి : ప్రజాపాలన :యాదవ జాతిని తెలుగుదేశం పార్టీ ఏనాడు చట్టసభలకు పంపలేదని, బీసీ ద్రోహి ఈ చంద్రబాబు నాయుడు అని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి ,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వం రావు అన్నారు. మంగళవారం సత్తెనపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన బీసీ గర్జన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అంబటి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ బీసీలు నమ్ముకున్న వారికి ఏనాడు అన్యాయం చేయరని ,నిమ్మకాయల రాజనారాయణ, నాగార్జున యాదవులకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చిన జగన్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ 2024లో వచ్చేది తెలుగుదేశం పార్టీ కాదని చచ్చేదే తెదేపా అని నిప్పులు చెరిగారు. చంద్రబాబు నాయుడు బడుగు వర్గాల ద్రోహి అని అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు విడుదల రజిని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బిసిలకు ఆత్మగౌరవం, ఆర్థిక స్వేచ్ఛ, సామాజిక న్యాయం ఏ రోజు చేయలేదన్నారు..బిసిలకు అండగా నిలిచిన జగన్ ను భవిష్యత్ తరాల కోసం గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు..2047విజన్ అంటూ మాయమాటలు మొదలెట్టాడు. ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని విమర్శించారు.రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ దళిత బడుగు బలహీనవర్గాలు కాస్తో, కూస్తో ఇప్పుడు చదువుకుంటున్నాయి అంటే అది వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పుణ్యమేనని ,జగన్ ఆ స్ఫూర్తి ని కొనసాగి స్తున్నారని వివరించారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు, శాసనసభ్యులు నంబూరు శంకర్రావు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,బొల్లా బ్రహ్మానాయుడు, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ శాసనసభ్యులు ఎర్రం వెంకటేశ్వర రెడ్డి, తాడిశెట్టి మురళి, పక్కాల సూరిబాబు, గజ్జల నాగభూషణ్ రెడ్డి, గీత హాసంతి తదితరులు ప్రసంగించారు. అనంతరం భారీ గజమాలతో నిమ్మకాయలను, నాగార్జునను నాయకులు ఘనంగా సన్మానిం చారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి తాలూకా సెంటర్ మీదుగా సరభయ్య గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సన్మాన గ్రహీత గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో 20 సంవత్సరాలు ఊడిగం చేశానని, అధికారం లేనప్పుడు సత్తెనపల్లిలో పోటీ చేయించి, గెలిచే వాతావరణం వచ్చినప్పుడు అవకాశం ఇవ్వకుండా మోసం చేసిన బీసీల ద్రోహి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. నాకు పదవి వచ్చేందుకు, బీసీల గర్జన ఇంత ఘనంగా నిర్వహించేందుకు కృషిచేసిన అంబటికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఏపీఎస్డీడబ్లు డిసి చైర్మన్ యనమల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ అక్కడ జగన్మోహన్ రెడ్డి ,ఇక్కడ మంత్రి అంబటి ఉండబట్టే నాకు ఈ పదవి వచ్చింది. చిన్న వయసులో దక్కిన పదవి బడుగు, బలహీన వర్గాలకు దక్కిన దక్కిన గౌరవంగా భావిస్తున్నాన న్నారు. మునిసిపల్ నాయకుల చల్లంచర్ల సాంబశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, ఎంపీపీలు జడ్పీటీసీలు కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి అనుబంధం విభాగాల బాధ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 26న మాచర్లలో జాబ్ మేళా..



పల్నాడు జిల్లా. మాచర్ల. ఆగస్టు 23 ( ప్రజా పా లన ప్రతినిధి): ఈనెల 26వ తేదీన మాచర్లలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మరియు మెజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 26 తేదీన చక్రధర్ డిగ్రీ కాలేజ్ 9 వ వార్డు మాచర్లలో పల్నాడు లో మెగా జాబు మేళా డ్రైవింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేఘా జాబ్ డ్రైవర్ కు మాచర్ల నియోజకవర్గం పరిసర ప్రాంత యువతీ యువకులందరూ హాజరుకావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని తెలిపారు. ఈ జాబు మేళకు సుమారు 15 కంపెనీలు ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు మాస్టర్ మైండ్, అపెక్స్, సొల్యూషన్ స్కిల్ డెవలప్మెంట్ స్కిల్ క్రాస్ పలు రకాల కంపెనీలు హాజరవుతాయని తెలిపారు. అభ్యర్థి విద్యార్థన బట్టి పదివేల నుండి 35 వేల రూపాయల వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఈ జాబు డ్రైవ్ టు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ బీటెక్ డిప్లమా ఫారంసీ మరియు పీజీ విభాగం వరకు విద్యార్థ విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు వయసు 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసుగల నిరుద్యోగ యువత యువకులకు అవకాశం కలదని తెలిపారు ఎంట్రీకి వచ్చే విద్యార్థులు బయోడేటా ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్ ఆధార్ పాస్పోర్ట్ ఫోటోలు తీసుకుని నేరుగా ఇంటికి హాజరు కావాలని కోరారు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు .వివరాలకు ఆర్ కిరణ్ నాయక్ 9842747682, శ్రీకాంత్ 9492158153, నానికా నాయక్ 9010 585360, ఖాదర్ బాషా 944 09 88148 సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నటువంటి యువత యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్టర్ చేయించుకోవచ్చు అని తెలిపారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి సందర్బంగా ఘన నివాళులు



పల్నాడు జిల్లా . నరసరావుపేట. ఆగస్టు 23 (ప్రజా పాలన ప్రతినిధి. ):తెల్లదొరల తూటాకు రొమ్ము చూపిన ధీరుడు, సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు, పోరాట స్ఫూర్తి ప్రదాత,ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, "ఆంధ్రకేసరి" బిరుదును పొందిన టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతిని పురస్కరించుకొని నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ రిక్షా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, వై.యస్.ఆర్.సీ.పీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి మరియు నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు ఇన్చార్జీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, మహిళా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ 3 విజయం కోరుతూ విద్యార్థుల ర్యాలీ




నరసాపురం, ఆగస్టు 23 (ప్రజాపాలన ప్రతినిధి) : చంద్రయాన్– 3 విజయవంతం కావాలని కోరుతూ స్థానిక శ్రీసూర్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ సూర్య పాఠశాల విద్యార్థులు విక్రమ్ లాండర్ చంద్రునిపై శుభప్రదంగా అడుగు పెట్టాలని ఆకాంక్షిస్తూ జయహో చంద్రయాన్ 3 అని నినాదాలు చేస్తూ పట్టణ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సూర్య విద్యా సంస్థల అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ కె. జానకిరామ్ మాట్లాడుతూ ఇస్రో ల్యాండర్ చంద్రుని దక్షిణ ధృవం మీదకు చేరుకోబోతున్న మొట్టమొదటి దేశంగా ప్రపంచ స్థాయిలో భారత్ నిలుస్తుందని ఆ ఘనత మన దేశానికి దక్కుతుందని అంతర్జాతీయ అంతరిక్ష రంగంలో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ ఫాజిల్ మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో మన దేశం తక్కువ ఖర్చుతో ఎన్నో ప్రయోగాలను నిర్వహిస్తుందని చంద్రుని ఉపరితలం మీద సోవియట్ యూనియన్, అమెరికా, చైనా తరువాత అడుగు పెట్టబోతున్న నాలుగవ దేశంగా, చంద్రుని దక్షిణ ధృవంపై అడుగు పెట్టే మొదటి దేశంగా భారతదేశం నిలుస్తుందని దీనిలో భాగస్వాములైన ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఎనలేనిదని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీసూర్య విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ ఘంటసాల బ్రహ్మజీ, పాఠశాల ఉపాధ్యాయులు డి. శ్రీకళ, ఆర్. సతీష్, కె. కృష్ణవేణి, సి హెచ్ అనిల్, ఎం. రాజేష్, సుబ్బారావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మణిపూర్, బీహార్లను తలపించేలా ఆంధ్రప్రదేశ్లో దళితులపై దాడులు




పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఆగస్టు 23 ( ప్రజా పాలన ప్రతినిధి) మణిపూర్ బీహార్ల ను తలపించేలా దళితుల పై దాడులు ఆంధ్రప్రదేశ్ జరుగుతున్నాయని రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ అన్నారు. బుధవారం వినుకొండ నియోజకవర్గం లోని శావల్యాపురం మండలం చిన్నకంచర్ల గ్రామానికి విచ్చేసిన గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత గిరిజనులపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని మణిపూర్ బీహార్ లాగ ప్రకాశం జిల్లా దర్శిలో దళిత యువకుడు అగ్రవర్ణ కుల అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని కసితో వారి అక్కను వివస్త్రను చేసి కత్తులతో దాడి చేసి చంపే ప్రయత్నం చేయటం దారుణమని, ఈ నియోజకవర్గంలో పేదలకు చెందవలసిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని రెవిన్యూ యంత్రాంగం భూ బకాసురులకు కొమ్ము కాస్తుందని దళితుల అభివృద్ధి ఈ నియోజకవర్గంలో కుంటపడి0దని ముఖ్యమంత్రి బటన్ నొక్కే పథకాలే తప్ప గ్రామాల అభివృద్ధి నోచుకోవడం లేదని రాజకీయ పార్టీలు దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని అగ్రవర్ణ రాజకీయ పార్టీలు అన్ని దళిత ఓట్లతో గద్దెనెక్కి దళితులను విభజించే ప్రక్రియ మొదలుపెట్టాయని వాటిలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకమని ప్రకటించకపోతే గతంలో పట్టిన గతే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశానికి ఎదురవుతుందని ఏ రాజకీయ పార్టీ అయినా వర్గీకరణకు మద్దతు తెలిపితే ఆ పార్టీలను భూస్థాపితం చేస్తామని నియోజకవర్గ మాలలంతా ఐక్యతతో వర్గీకరణకు మద్దతు తెలిపే ప్రతి రాజకీయ పార్టీకి బుద్ధి చెబుతామని గోదా జాన్ పాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్, వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శి విప్పర్ల విజేందర్ రావు, శావల్యాపురం మండల యూత్ అధ్యక్షులు మాలపోలు దాసు, బొల్లాపల్లి మండల అధ్యక్షులు పిట్టల గోవిందు యూత్ అధ్యక్షులు కీత్తిపాటి గోవిందరాజులు నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు మాలపాటి భాగ్యరాజు సల్లూరి ఇమ్మానుయేలు అమ్మ తోటి అశోక్ కామతోటి రమేష్ బాబు, నరసరావుపేట నియోజకవర్గం యూత్ అధ్యక్షులు సేవా సమేలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శం.- తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు



చీరాల, ఆగష్టు 23, ప్రజాపాలన : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను, ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం తహసీల్దార్ ప్రభాకర రావు మాట్లాడుతూ, బ్రిటిష్ వారిని ఎదిరించిన ఆంధ్రకేసరి ధైర్య సాహసాలు, ఆయన దేశభక్తి, స్ఫూర్తిదాయకమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'భగవంత్ కేసరి' ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై ఇంట్రెస్టింగ్ బజ్



టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ భగవంత్ కేసరి. అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ నుండి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ టీజర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై భారీ అంచనాలు ఏర్పరిచాయి. యువ నటి శ్రీలీల కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీ నుండి ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై ప్రస్తుతం టాలీవుడ్ లో ఒక ఇంట్రెస్టింగ్ బజ్ వైరల్ అవుతోంది. దాని ప్రకారం ఈ మూవీలో గణేష్ ఉత్సవాల నేపథ్యంలో సాగే ఫస్ట్ సాంగ్ ని ఆగష్టు 31న లేదా సెప్టెంబర్ 1న విడుదల చేసేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. అలానే భగవంత్ కేసరి మూవీలో మొత్తం నాలుగు సాంగ్స్ ఉండగా వాటితో పాటు బీజీఎమ్ ని కూడా మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అదరగొట్టినట్లు టాక్. కాగా అతి త్వరలో ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై మేకర్స్ నుండి అఫీషియల్ గా అనౌన్స్ మెంట్ రానుంది. ఇక భగవంత్ కేసరి మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి అక్టోబర్ 19న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.

## ఇన్నాళ్ళకు పవర్ఫుల్ లైనప్ లో సూర్య



కోలీవుడ్ లో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న యాక్టర్ సూర్య. రజినీకాంత్, కమల్ హాసన్, తర్వాత తెలుగులో ఎక్కువ ఫేమ్ ఉన్న కోలీవుడ్ స్టార్ అంటే సూర్య అని చెప్పాలి. అతని మూవీ తమిళంలో హిట్ అయితే తెలుగులో కూడా కచ్చితంగా హిట్ టాక్ సొంతం చేసుకుంటుంది. సూర్య నుంచి చివరిగా వచ్చిన సూరరైపోట్రు ఆకాశం నీ హద్దురాగా తెలుగులో వచ్చి సూపర్ హిట్ అయ్యింది. జై భీమ్ సినిమా అయితే తమిళంలో ఏ స్థాయిలో హిట్ అయ్యిందో తెలియదు కానీ తెలుగు ఆడియన్స్ ని బాగా నచ్చేసింది. అయితే ఈ రెండు సినిమాలో ఓటీటీలో రిలీజ్ కావడంతో వాటి సక్సెస్ ని ఫ్యాన్స్ ఎంజాయ్ చేయలేకపోయారు. తరువాత పాండిరాజ్ దర్శకత్వంలో చేసిన ET ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం శివ దర్శకత్వంలో పాన్ ఇండియా లెవల్ లో కంగువ మూవీ చేస్తున్నారు. దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. ఈ మూవీ కంప్లీట్ అయిన తర్వాత సుధా కొంగర దర్శకత్వంలో ఒక సినిమా చేయనున్నారు. అలాగే వెట్రిమారన్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ని ఇప్పటికే ఎనౌన్స్ చేశారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రోలెక్స్ పాత్రతో ఒక సినిమాని చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఈ మూవీ పాన్ ఇండియా లెవల్ లోనే తెరకెక్కనుంది. అలాగే టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ చందూ మొండేటితో ఒక సూపర్ పవర్స్ తో మైథలాజికల్ ఫిక్షన్ మూవీ ఒకటి చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇలా నెక్స్ట్ చేయబోయే సినిమాలు అన్ని కూడా ఒకదానికి మించి మరొకటి అనే విధంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్స్ లైన్ అప్ చూస్తుంటే పాన్ లెవల్ లో సూర్య తనని తాను గ్రాండ్ గా ఎస్టాబ్లిష్ చేసుకునే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. ఇప్పటికే విక్రమ్ తో కమల్ హాసన్, జైలర్ తో రజినీకాంత్, ఇప్పుడు లియోతో విజయ్ పాన్ ఇండియా ఇమేజ్ లోకి వచ్చారు. ఇక సూర్య కూడా తన నెక్స్ట్ లైన్ అప్ సినిమాలతో ఈ జాబితాలోకి కోలీవుడ్ నుంచి రాబోతున్నాడని గట్టిగా చెప్పొచ్చు.

## "లియో" లో క్రేజీ ఇంటర్వెల్ బ్లాక్.!




ఇళయ దళపతి విజయ్ జోసెఫ్ హీరోగా త్రిష హీరోయిన్ గా దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన భారీ చిత్రం "లియో" కోసం అందరికీ తెలిసిందే. సెన్సేషనల్ హైప్ లో ఉన్న ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ కంప్లీట్ చేసి ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా ఈ చిత్రం నుంచి ఒకో అప్డేట్ తో మేకర్స్ భారీ హైప్ ని పెంచుతున్నారు.ఇక ఈ చిత్రంలో లేటెస్ట్ గా ఇంటర్వెల్ బ్లాక్ కి సంబంధించి క్రేజీ న్యూస్ బయటకి వచ్చింది. ఈ చిత్రం ఇంటర్వెల్ బ్యాంగ్ 8 నుంచి 9 నిమిషాల పాటుగా నాన్ స్టాప్ ర్యాంప్ లెవెల్లో ఉంటుందట. దీనిని స్వయంగా ఈ చిత్ర నిర్మాతే కంప్లీట్ చేశారు. మరి ఇంటర్వెల్ బ్యాంగ్స్ ఇవ్వడంలో లోకేష్ కనగరాజ్ కి స్పెషల్ మార్క్ ఉంది. ఇక ఈ లియో లో ఏ లెవెల్ లో ఉంటుందో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందించగా 7 స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.

## మెగా 157.. బడ్జెట్ ఆ రేంజ్ లోనే!



మెగాస్టార్ చిరంజీవి తన 157వ సినిమాని వశిష్ఠ మల్లిడి దర్శకత్వంలో చేయబోతున్నట్లు అధికారికంగా పోస్టర్ తో ఎనౌన్స్ చేశారు. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించబోతోంది. సోషియో ఫాంటసీ కథతో ఈ చిత్రాన్ని చిరంజీవి చేయబోతున్నారు. చివరిగా ఇలాంటి దైవిక కాన్సెప్ట్ తో మెగాస్టార్ అంజి మూవీ చేశారు. అయితే ఆ సినిమా రిలీజ్ టైమింగ్ ఇష్యూ, అలాగే చాలా సంవత్సరాల పాటు ఆగిపోయి రిలీజ్ కావడంతో పెద్దగా సక్సెస్ కాలేదు. అయితే అంజి సినిమా ఈ జెనరేషన్ లో చూసిన వారికి బాగా కనెక్ట్ అవుతుంది. సూపర్ నేచురల్ పవర్స్ బ్యాక్ డ్రాప్ లో ఆ మూవీ కథ ఉంటుంది. అప్పట్లోనే అద్భుతమైన గ్రాఫిక్స్ మాయాజాలంతో అంజి సినిమాని ఆవిష్కరించారు. మరల ఇన్నేళ్ల తర్వాత సోషియో ఫాంటసీ కథకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. బింబిసారాతో సూపర్ హిట్ కొట్టిన వశిష్ఠ మల్లిడి చిరంజీవిని మెప్పించి సెట్స్ పైకి ప్రాజెక్ట్ తీసుకొని వెళ్తున్నారు. యూవీ క్రియేషన్స్ ఇప్పటి వరకు భారీ బడ్జెట్ సినిమాలు అన్ని ప్రభాస్ తోనే చేశాయి. రన్ రాజా రన్ సినిమాతో ప్రొడక్షన్ లోకి అడుగుపెట్టిన యూవీ తరువాత ప్రభాస్ తో మిర్చి, సాహో, రాధేశ్యామ్ సినిమాలు నిర్మించింది. ఒక్క రాధేశ్యామ్ తప్ప మిగిలిన రెండు లాభాలు తెచ్చి పెట్టాయి. ప్రస్తుతం మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాని ఈ బ్యానర్ ప్రేక్షకులకి అందిస్తోంది. ట్రైలర్ ఇంట్రెస్టింగ్ ఇప్పుడు మెగాస్టార్ 157వ సినిమాని అఫీషియల్ గా ఎనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి 120 కోట్ల వరకు బడ్జెట్ పెడుతున్నారంట. ఒక దర్శకుడికే 10 కోట్ల వరకు రెమ్యునరేషన్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. మెగాస్టార్ కూడా 50 నుంచి 60 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. మిగిలింది ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ తో పాటు మూవీ కోసం స్పెండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ తర్వాత యూవీ ఈ స్థాయిలో బడ్జెట్ మెగాస్టార్ చిరంజీవి మీద మాత్రమే పెడుతున్నారు. కంప్లీట్ కొత్త కాన్సెప్ట్ తో వస్తోన్న మూవీ కావడం, పాన్ ఇండియా లెవల్ లో తెరకెక్కుతూ ఉండటం కచ్చితంగా సినిమా ఈజీగా పెట్టిన పెట్టుబడి రిలీజ్ కి ముందే కలెక్ట్ చేసేస్తుందని భావిస్తున్నారు.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న "కింగ్ ఆఫ్ కొత్త"



మోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ హీరోగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్ గా దర్శకుడు అభిలాష్ జోషి తెరకెక్కించిన భారీ చిత్రం "కింగ్ ఆఫ్ కొత్త" కోసం తెలిసిందే. మరి దుల్కర్ సల్మాన్ కెరీర్ లోనే భారీ చిత్రంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అయితే పాన్ ఇండియా లెవెల్లో ప్లాన్ చేసారు. ఇక మన తెలుగులో కూడా ఈ చిత్రానికి మంచి ప్రమోషన్స్ చేస్తూ డీసెంట్ బజ్ ని అందుకున్న మేకర్స్ ఇప్పుడు తెలుగు వెర్షన్ లో సెన్సార్ ని కంప్లీట్ చేసుకున్నారు.ఇక మన తెలుగులో అయితే ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ని సెన్సార్ బోర్డు వారు అందించారు. దీనితో మొత్తానికి అన్ని పనులు కంప్లీట్ చేసుకొని ఈ చిత్రం ఇప్పుడు రిలీజ్ కి రాబోతుంది. ఇక ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించగా ఈ4 మూవీస్ మరియు జీ స్టూడియోస్ వారు సంయుక్తంగా భారీ బడ్జెట్ తో ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా అయితే దీనిని తెరకెక్కించారు.

## హీరోయిన్స్ లేరు.. యంగ్ హీరోల సోలో ఫైట్



ప్రస్తుతం టాలీవుడ్ లో యంగ్ హీరోలలో కొంతమంది క్రియేటివ్ వేలో తమ సినిమాలని ప్రమోట్ చేసుకుంటూ మార్కెట్ లోకిబలంగా వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అలా వెళ్లే వారిలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ముందుంటాడు. తాను ఏ సినిమా చేస్తే ఆ మూవీలో హీరో క్యారెక్టర్ ఆటిట్యూడ్ ని రిలీజ్ వరకు మెయింటేన్ చేస్తూ మూవీకి హైప్ తీసుకొస్తాడు. ఈ స్ట్రాటజీ టాలీవుడ్ లో బాగా వర్క్ అవుట్ అయ్యింది. ఇప్పుడు ఖుషి చిత్రానికి కూడా దానినే కొనసాగిస్తున్నారు. అలాగే మరో యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి అయితే తన కామిక్ ఆటిట్యూడ్ తో సెటైర్స్ వేస్తూ, ఫన్నీ ఇమిటేషన్స్ తో ప్రమోషన్స్ చేస్తూ ఉంటారు. మంచి ఎంటర్టైనర్ గా అందరూ నవీన్ కి రిసీవ్ చేసుకుంటూ ఉంటారు. సినిమాని మార్కెట్ చేయడానికి కొన్ని ప్రమోషనల్ వీడియోలు కూడా రిలీజ్ చేస్తూ ఉంటారు. నవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మూవీ సెప్టెంబర్ 7న రిలీజ్ కాబోతోంది. విచిత్రం ఏంటంటే ఈ ఇద్దరు హీరోలు హీరోయిన్స్ లేకుండానే తమ సినిమాలని ప్రమోట్ చేసుకుంటున్నారు. సమంత అనారోగ్య కారణాలు చూపించి ఖుషి మూవీ ప్రమోషన్స్ నుంచి తప్పుకుంది. యూఎస్ లో మెడికేషన్ కోసం వెళ్ళిపోయింది. దీంతో విజయ్ అంతా తానై ఖుషి సినిమాని ప్రమోట్ చేస్తున్నారు. నవీన్ పొలిశెట్టి కూడా మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాని తానే బలంగా ప్రమోట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అనుష్క ప్రమోషన్స్ కి అటెండ్ కాలేదు. కారణం తెలియదు కానీ వచ్చే అవకాశం కూడా లేదని తెలుస్తోంది. అందుకే సినిమాను తన భుజాలపై వేసుకొని ప్రేక్షకులకి చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ ని తన ఖాతాలో వేసుకోవాలని కష్టపడుతున్నాడు.

మొత్తానికి యంగ్ హీరోలు ఇద్దరు కూడా సీనియర్ హీరోయిన్స్ తో జత కట్టామని సంతోషించారు. అయితే అంత పెద్ద కో స్టార్స్ ఉన్న కూడా తామే సినిమాని ప్రమోట్ చేసుకోవాల్సి వస్తుంది. కనీసం సినిమా ప్రమోషన్ లో కాస్తా సహకారం కూడా వారి నుంచి దొరకడం లేదని టాలీవుడ్ సర్కిల్ లో చెప్పుకుంటున్నారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.